నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
బుధవారం | జనవరి 22. 2025 | www.navatelangana.com

రోడ్డు భద్రతలో డ్రైవర్ల అదే కీలక బాధ్యత

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



రోడ్డు భద్రతల్లో ప్రజల ప్రాణాలు కాపాడడంలో డ్రైవర్ల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని జిల్లా ఎస్పీ డి జానకి అన్నారు. మంగళవారం జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసు కవాతు మైదానంలో స్కూల్ ,కాలేజీ బస్ డ్రైవర్లకు ప్రత్యేకంగా ట్రాఫిక్ అవగాహన,మానసిక నిపుణులచే సూచనలు, అలాగే కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి. జానకి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, రోడ్డు భద్రతలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని, వారి ఆచరణే అనేక ప్రాణాలను కాపాడగలదని అన్నారు. సురక్షిత డ్రైవింగ్కు శారీరక మరియు మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, డ్రైవర్లు తమ కంటి చూపు, మానసిక స్థితిపై క్రమం తప్పకుండా శ్రద్ధ చూపాలని సూచించారు.నిపుణులు డాక్టర్ భార్గవ్ స్వరాజ్, యంవిఐ రఘు కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి, నగేష్, అర్.ఐ, కృష్ణయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి

నవతెలంగాణ -మిడ్జిల్



అర్హులైన పేదలందరికీ రాజకీయాల కతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాలలో గ్రామసభల ద్వారా సంక్షేమ పథకాలు అర్హులకు అందించే విధంగా గ్రామ సభల నిర్వహిస్తున్నట్లు జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి అన్నారు. మండలంలోని వేముల, దోనూరు, కొత్తూరు, బైరంపల్లి, సింగం దొడ్డి, వెల్గొమ్ముల గ్రామాలలో గ్రామసభలు మొదటి రోజు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జ్యోతి అల్వాల్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్, యూపీ రాజు,ఎంపీడీవో గీతాంజలి,ఏవోసిద్దార్థ, ఏఈలు అప్పయ్య, రవితేజ, ఏపీఎం రామ్‌దాస్‌నాయక్,ఏపీవో,రాజేష్,శ్రావణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు,లాలూ,వెంకటేష్, నరేష్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

పథకాల మంజూరులో ఎక్కడా అవినీతి జరగకుండా చూడండి

- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

నవతెలంగాణ- నవాబ్ పేట



రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ప్రభుత్వం పెట్టిన నిబంధనలను కాకుండా, ప్రజల పరిస్థితులను చూసి నిర్ణయం తీసుకోవాలని అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సూచించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నికల సమయంలో ఇళ్లు, రేషన్ కార్డుల విషయంలో హామీలను ఇచ్చి మోసం చేసారని, అయితే తమ ప్రభుత్వం గ్రామ సభలు పెట్టి ఎవరికి ఇళ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలనే నిర్ణయాన్ని తీసుకొనే అధికారాన్ని ప్రజలకే అప్పగించిందని ఆయన పేర్కొన్నారు. నవాబుపేట మండలంలోని ఊరంచుతాండా గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన గ్రామసభల్లో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఇదివరకు వచ్చిన జాబితాల్లో పేర్లు ఉన్నవారికి మాత్రమే ఇళ్లు, రేషన్ కార్డులు వస్తాయని కొంత మంది చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని అనిరుధ్ రెడ్డి చెప్పారు.అయితే అర్హత ఉండి కూడా ఇళ్లు, రేషన్ కార్డులు రాని వారి పేర్లను జాబితాలో చేర్చేందుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నారని చెప్పారు.అధికారులు రూపొందించిన జాబితాల్లో తమ పేర్లు లేవని ఎవరూ బాధ పడాల్సిన అవసరం లేదన్నారు.అర్హత కలిగిన వారందరి పేర్లను గ్రామ సభ ద్వారా జాబితాలోకి చేర్చిన తర్వాత గ్రామ సభ ఆమోదంతో ఆ జాబితాలను జిల్లా కలెక్టర్ కు, ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభ ఆమోదించిన జాబితాలను పంచాయితీ కార్యాలయాలలో అందుబాటులో పెడతామన్నారు.గ్రామ సభ జరిగిన సమయంలో అర్హత కలిగిన గ్రామస్తులు ఎవరైనా దూర ప్రాంతాలకు వెళ్లి గైర్హాజర్ అయితే అలాంటి వారి పేర్లను కూడా జాబితాలో వచ్చేలా ఇందిరమ్మ కమిటీ సభ్యులు చూసుకోవాలని సూచించారు.అర్హత కలిగిన వారందరికీ రేషన్ కార్డులు వచ్చేలా చూడాలన్నారు .గ్రామస్తులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కూడా అధికారులకు సహకరించాలని అనిరుధ్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు కేతవత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు రఘువీర్ శర్మ , ఎల్ హెచ్ పీఎస్ మండల అధ్యక్షులు మూడవత్ సంతోష నాయక్, ఏఎంసీ డైరెక్టర్ శంకర్ నాయక్, సేవ్య నాయక్, తుక్య నాయక్,ఏపీఓ జ్యోతి, గిర్దవరి గాయత్రి, పంచాయతి సెక్రటరీలు కవిత, నర్మద అధికారులు తదితరులు పాల్గొన్నారు

పండుగ సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలు అధికారికంగా నిర్వహించాలి

- ముదిరాజులను బీసీ, డీ గ్రూపు నుండి ఏ, గ్రూపులో చేర్చాలి
- డాక్టర్ శివ ముదిరాజు

నవతెలంగాణ-మిడ్జిల్



పండుగ సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ శివరాజ్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముదిరాజుల ఆత్మగౌరం, అభివృద్ధి ,అధికారం లక్ష్యం కోసం ముదిరాజ్ ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మంగళవారం మండల కేంద్రానికి చేరుకుంది ఈ సందర్భంగా ముదిరాజ్ మండల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ శివరాజ్ మాట్లాడుతూ, తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులకు రాజ్యాంగబద్ధంగా హక్కుల కోసం సామాజిక న్యాయం కోసం ముదిరాజులను చైతన్య పరచడానికి బస్సుయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ముదిరాజులను బీసీడీ నుండి, బీసీ ఏలోకి మార్చాలని ఆయన డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎడ్ల శంకర్ ముదిరాజ్, పల్లె తిరుపతి ముదిరాజ్, పట్నం జంగయ్య ముదిరాజ్, బండారి ప్రశాంత ముదిరాజ్, జక్కుల బచ్చయ్య ముదిరాజ్, రాముముదిరాజ్, రామకృష్ణ ముదిరాజ్, కోళ్ల శీను ముదిరాజ్, పట్నం తిరుపతయ్య ముదిరాజ్, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, నిర్దిల్లి అంజయ్య ముదిరాజ్, ప్రకాష్ ముదిరాజ్, పల్లె అరవింద్ ముదిరాజ్, నాగేష్ ముదిరాజ్, పాల్గొన్నారు.

వాహనదారులు పెండింగ్ చాలాన్లు చెల్లించాలి :ఎస్సై

నవతెలంగాణ - నవాబ్ పేట

నవాబు పేట మండల కేంద్రంలో అనుమానాస్పద వాహనదారులను ఆపి ఎస్సై విక్రం సమక్షంలో పలు వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా తాగి వాహనాలు తోలవద్దని ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వాహనదారులకు పెండింగ్ చాలాన్స్ చెల్లించాలని సూచించారు. దీంతోపాటు వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్ లైసెన్సు తనిఖీ చేశారు డ్రంక్ అండ్ డ్రైవ్ ముగ్గురు డ్రైవింగ్ సంబంధించిన వాహనదారులకు చాలానాలు విధించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సత్యం, శెట్టి నాయక్ ,లోకేష్ ,కాజా తదితరులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-గండీడ్



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల ప్రాంగణంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్, నాయ కులు కప్లాపూర్ ఆశన్న, జంగల్ల వెంకటయ్య, బోరు కృష్ణయ్య గుముడాల చెన్నయ్య ఆధ్వర్యంలో మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా కామి వెంకట్ రాములు,అధికార ప్రతినిధిగావివేకానంద్ ప్రధాన కార్యదర్శిగా శంకర్, ఉపాధ్యక్షులుగాకొప్పుల రాములు,మల్కన్న,చిట్టెల బసయ్య,కోశాధికారి నాగరాజు, కార్యనిర్వాహక కార్యదర్శిగా కర్రే మహేందర్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాబులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కుందేటి కిష్టయ్యవసుల శ్రీనివాస్ చిట్లపల్లి బాలయ్యనర్సింహులు,దశరథ్,దొడ్డే రాములు, కాజప్ప పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

- మాజీ ఎంపీటీసీ సభ్యులు మహ్మద్ గౌస్

నవతెలంగాణ- మిడ్జిల్



సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిదని, ఆపదలో పేద ప్రజలు ఉన్నప్పుడు సీఎం సహాయ నిధి ఎంతో తోడ్పాటు అందిస్తుందని మిడ్జిల్ మాజీ ఎంపీటీసీ సభ్యులు మహ మ్మద్ గౌస్ ,జడ్చర్ల మార్కెట్ డైరెక్టర్ బంగారులు అన్నారు. మండల కేంద్రానికి చెందిన పావని, రాములు, సాయన్న తదితరులకు మాజీ సర్పంచ్ శారద వెంకటయ్య స్వగృహంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సీఎం సహాయ నిధి చెక్కులను వారు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేద ప్రజలు అనారోగ్యాలకు గురైనప్పుడు కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నప్పుడు ప్రభుత్వం పేదలకు సహకారం చేయాలని ఉద్దేశంతో సీఎం సహా నిధి ఎంతోతోడ్పడుతుందని వారు చెప్పారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు బాల్ రెడ్డి, సంపత్ కుమార్, నరేందర్ రెడ్డి, రామ్ గౌడు, పర్వతాలు, పాల్గొన్నారు.

కౌంట్ డౌన్ ..

- మున్సిపాలిటీలకు ముగుస్తున్న గడువు
- ఈనెల 26 తో ప్రత్యేక అధికారులకు అధికారం
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 19 మున్సిపాలిటీలు
- ఇదివరకే సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పీటీసీలకు ముగిసిన గడువు
- ఆశావాహుల్లో ఆనందం

మున్సిపాలిటీ పాలక మండలికి కౌంట్ డౌన్ మొదలైంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 19 మున్సిపాలిటీలున్నాయి. అందులో మొదటి శ్రేణి మున్సిపాలిటీలుగా మహబూబ్‌నగర్, నారాయణపేట ,గద్వాల, వనపర్తి పట్టణాలున్నాయి. మిగతా వాటిని ఐదు సంవత్సరాల క్రితమే అప్‌గేట్ చేసి ఎన్నికలు నిర్వహించారు. అందులో జడ్చర్ల మాత్రం ఆలస్యంగా ఎన్నికలు జరగడంతో దాని పదవీకాలం మరో సంవత్సరం పాటు ఉంది. పదవీకాలం ముగియడంతో మున్సిపాలిటీలు ప్రత్యేక అధికారుల చేతుల్లోకి వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఇప్పటికే సర్పంచ్ ఎంపీటీసీ,జెడ్పీటీసీ లకు పదవీకాలం ముగియడంతో మాజీలయ్యారు. ఇప్పుడు మున్సిపల్ కౌన్సిలర్లు చైర్ పర్సన్ ల సైతం మాజీలయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ముందుకు సాగుతున్నాడతో ఆశావాహులు సైతం ఎన్నికల్లో పోటీ చేయడానికి పావులు కదుపుతున్నారు.

నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మున్సిపాలిటీల వ్యవస్థ ఇప్పటికే అస్తవ్యస్తంగా ఉందని విమర్శలు ఉన్నాయి. గద్వాల, నాగర్ కర్నూల్,



మహబూబ్‌నగర్, జడ్చర్ల మున్సిపాలిటీలలో అవినీతి కంపు కొడుతున్నది. అయితే ప్రత్యేక అధికారులు వస్తే అవినీతి మరింత పెరిగే అవకాశాలున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో మహబూబ్‌నగర్‌తో పాటు భూత్పూర్ మున్సిపాలిటీకి ఈ నెల 26తో గడువు ముగియనున్నది. మిగిలిన జడ్చర్ల లో ఎన్నికలకు ఇంకా గడువు ఉంది. నారాయణపేట జిల్లాలో కోస్గి,మక్తల్,నారాయణపేట,గద్వాల,అలంపూర్,వడ్డేపల్లి, వనపర్తి అమరచింత, ఆత్మకూరు, కొత్తకోట, పెబ్బేరు, వనపర్తి మున్సి పాలిటీలున్నాయి. గద్వాల ఐజ అలంపూర్ మున్సిపాలిటీలున్నాయి. నాగర్ కర్నూల్ జిల్లాలో కల్వకుర్తి కాలపరిమితి 26 తో ముగియనుంది. మున్సిపాలిటీలు ఏర్పడి అందులో అనేక గ్రామాలు విలీన మయ్యాయి. అయితే పట్టణాలలో కలిసిన తర్వాత విలీన గ్రామాలు అభివృద్ధి కాలేదన్న విమర్శలొచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం సత్వర ఎన్నికలు జరపకపోతే అభివృద్ధి మరింత కుంటుపడుతుందని పలువురు తెలిపారు.

స్పెషల్ అధికారుల చేతుల్లోకి పాలన

రాష్ట్ర ప్రభుత్వం పదవీకాలం ముగిసిన సంస్థలకు ప్రత్యేక పాలన తీసుకొస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో సర్పంచుల పదవి ముగియడంతో మండలాలలో ఉన్న రెండవ శ్రేణి అధికారులను నియమించారు. ఇప్పుడు మున్సిపాలిటీల పదవీకాలం ముగియడంతో జిల్లా స్థాయి అధికారులను నియమించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తుంది.

ప్రత్యేక అధికారుల చేతుల్లోకి పాలన

మహబూబ్‌నగర్లో ఇప్పటికే సర్పంచులు,ఎంపీటీసీ,జెడ్పీటీసీలు పదవీకాలం ముగియడం ప్రత్యేక పాలన రావడం వల్ల అభివృద్ధి కొంటుబడింది.. ఇప్పుడు పట్టణ కేంద్రాలలో మున్సిపాలిటీలలో పాలన ముగియడంతో ఇక్కడ కూడా అభివృద్ధి మందగించే అవకాశాలున్నాయి. ముఖ్యంగా మున్సిపాలిటీలలో విలీనమైన గ్రామపంచాయతీల పరిస్థితి దయనీయంగా ఉంది. పన్నులు మాత్రం జిల్లా స్థాయిలో వసూలు చేస్తూ అభివృద్ధి మాత్రం గ్రామాల మాదిరిగానే చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి అభివృద్ధికి సహకరించాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తే అభివృద్ధి కుంటుపడుతుంది. పనులు ఎక్కడికి అక్కడ ఆగిపోతాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు మున్సిపాలిటీలు అభివృద్ధికి దూరమవుతాయి. అపరిశుభ్రత తాండవిస్తుంది.అపరిశుభ్రత చెత్తచెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి స్థానిక సంస్థల ఎన్నికలను త్వరగా నియమించాలని కోరుతున్నాం.

ఆశాలకు ఫిక్స్డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి





నవ తెలంగాణ -మహబూబ్ నగర్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వచ్చే బడ్జెట్ సమావేశాలలో ఆశా వర్కర్లకు 18 వేల ఫిక్స్ వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు, మంగళవారం తెలంగాణ హెల్త్ కమ్యూనిటీ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 10 కిలోమీటర్ల పాదయాత్రను మహబూబ్‌నగర్ పట్టణంలోని పలు వీధులను తిరుగు తూ కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ ఆశాలకు కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పెట్టిన మాదిరిగా ఇచ్చిన వాగ్దానం మేరకు 18000 ఫిక్స్ వేతనం నిర్ణయించాలన్నారు. ఫిబ్రవరి బడ్జెట్లో బడ్జెట్ కేటాయించి అమలుపరచాలని. పిఎఫ్ ,ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఏఎస్ఎం ట్రెనింగ్ పూర్తి చేసిన ఆశలకు ఏఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలని వెయిటేజ్ మార్కులు వెంటనే నిర్ణయించాలన్నారు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఇన్సూరెన్స్ 50 లక్షలు చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని,గత హామీ మేరకు అంత్యక్రియల మట్టి ఖర్చుకు 50వేలు తక్షణ అమలులోకి తేవాలన్నారు.ఆదివారం, పండుగ సెలవులు నిర్ణయించి అమలు పరచాలని, హామీ ప్రకారంగా ఏఎంసీ, పీఎంసీ తదితర టార్గెట్స్ ను రద్దుచేసి ఉత్తర్వులు జారీ చేయాలని తెలిపారు. ఆశాలకు ప్రతి సంవత్సరము 20 రోజుల వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలని, ఆరు నెలల మెడికల్ లీవులు ఇస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం సీఐటీయూ టౌన్ కన్వీనర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ స్థానిక పీహెచ్సీలలో రెస్ట్ రూముల సౌకర్యం కల్పించాలని, మంచినీటితోపాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్ మాట్లాడుతూ లెప్రసీ పెండింగ్ సర్వే డబ్బులు తక్షణం చెల్లించాలని,పల్స్ పోలియో తదితర పెండింగ్ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు సావిత్రి ,యాదమ్మ, పద్మ ,అమృత ,నిర్మల,లక్ష్మీ,శివలీల,అనురాధ,నేహదా పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఏర్పాట్లు చేయండి: కలెక్టర్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వేడుకలు నిర్వహించనున్నందున అందుకను గుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను చేయాలని అర్.డి. ఓ ను ఆదేశించారు. వేదిక వద్ద తాగునీరు,పారిశుధ్యం నిర్వహణ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.సౌండ్, సిస్టం ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా శకటాలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.డిఆర్డి. ఓ.అర్.డి.ఓలతో కూడిన కమిటీ వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ పథకాల పై శకటాలు,స్టాల్ లు ఖరారు చేయాలని సూచించారు.వివిధ శాఖల అభివృద్ధి ప్రగతి నివేదికలు ముఖ్య అతిథి సందేశం కొరకు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి అందచేయాలని సూచించారు ప్రోటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని డిఅర్ఆర్., కలెక్టరేట్ ఏఓను ఆదేశించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డి.ఈఓ.ను ఆదేశించారు.అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని,108 ను వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు.అగ్ని ప్రమాద నివారణకు అగ్ని మాపక వాహనం సిద్ధంగా ఉంచాలని అగ్నిమాపక శాఖ అధికారిని ఆదేశించారు.ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అంద చేయుటకు వివిధ శాఖల అధికారులు ఈ నెల 23 లోగా ఉత్తమ ఉద్యోగుల జాబితా అంద చేయాలని సూచించారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అలంకరణ లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు.అన్ని శాఖల అధికారులు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,అదనపు ఎస్.పి.రాములు,అర్.డి.ఓ నవీన్, అధికారులు పాల్గొన్నారు.

పారదర్శకంగా గ్రామ సభల్లో లబ్ధిదారుల ఎంపిక : కలెక్టర్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు గ్రామ/ వార్డు సభల ద్వారా లబ్దిదారులను ఎంపిక చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మంగళవారం మహబూబ్ నగర్ మండలం జమిస్తా పూర్ గ్రామం లో నిర్వహించిన గ్రామసభకు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామసభ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 16 నుండి 20 వరకు క్షేత్ర స్థాయి పరిశీలన జరిపి వ్యవసాయ యోగ్యం కాని భూములు.,రేషన్ కార్డుల వెరిఫికేషన్ నిర్వహించినట్లు తెలిపారు.రేషన్ కార్డు లకు సంవత్సరం క్రితం ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకున్న కుటుంబాల జాబితా గ్రామం లో 175 మంది,మీ సేవ ద్వారా రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు చేరికకు చేసుకున్న దరఖాస్తుల జాబితా,సామాజిక ఆర్థిక కుటుంబ సర్వే లో 17 కుటుంబాలు రేషన్ కార్డు లు లేవని గుర్తించిన కుటుంబాలు జాబితా తయారు చేసినట్లు తెలిపారు.గ్రామ సభ లో చదివి వినిపించడం జరిగిందని,రేషన్ కార్డు లేని కుటుంబాలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని పరిశీలించి తుది జాబితా రూపొందించి ప్రభుత్వ ఆదేశాల అనుసరించి అర్హులకు అందరికీ రేషన్ కార్డు జారీ చేయడం జరుగుతుందని అన్నారు. సభలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,ఎంపీడీఓ,మండల,గ్రామ అధికారులు పాల్గొన్నారు

పథకాలను అమలుకు ఇందిరమ్మ కమిటీలు సహకరించాలి

- తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జయరాం నాయక్.

నవతెలంగాణ- నవాబ్ పేట



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా నాలుగు సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీ అనే నాలుగు పథకాలను అమలు చేసేందుకు ఇందిరమ్మ కమిటీలు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్దలు సహకరించాలని తహశీల్దార్ శ్రీనివాసులు ఎంపీడీవో జయరాం నాయక్ కోరారు. పలు గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన గ్రామ సభలకు సంబంధించిన ప్రత్యేక కమిటీల అధికారులు లబ్ధి దారుల దరఖాస్తులను పరిశీలించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివా సులు కొల్లూరు బట్టోనిపల్లి తాండా, ఎంపీడీవో జయరాం నాయక్ ఇప్పటూర్ కూచూర్,ఎంపీఓ బద్రు నాయక్ కొత్తపల్లి కొత్తపల్లి తాండా ,డిప్యూటీ తహశీల్దార్ గాయత్రీ యన్మంగండ్ల హజిలాపూర్ , వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ చాకల్ పల్లి కిష్టం పల్లి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాజరాజేశ్వరీ లింగం పల్లి కోళ్ళ గుట్ట తాండా,ఏపీఓ జ్యోతి రేకుల చౌడాపూర్ ఊరంచు తాండా గ్రామ పంచాయతీలలో విజయవంతం చేశామని తెలిపారు.లింగంపల్లి గ్రామ సభలో ప్రత్యేక అధికారి జయపాల్ ఏఈవో నవనీత్ సమన్వయ కమిటీ సభ్యులు సీసీ కాంచనా క్షేత్రస్థాయి అధికారి నవలత కృష్ణ అంగన్వాడీ టీచర్లు శశికళ చంద్రకళ, నాయకులు సుధాకర్ రెడ్డి రాఘవ రెడ్డి బాల్ రెడ్డి శ్యాం సుందర్ రెడ్డి శాంతయ్య నర్సింహులు శ్రీనివాస్ లక్ష్మమ్మ పంచాయతీ కార్యదర్శి శ్వేత గ్రామ నాయకులు యాదగిరి శేఖర్ నరేష్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం పెట్టిన నిబంధనలు కాదు.. పరిస్థితులు చూడండి : ఎమ్మెల్యే



నవతెలంగాణ- రాజాపూర్ / బాలానగర్

రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ప్రభుత్వం పెట్టిన నిబంధనలను కాకుండా, ప్రజల పరిస్థితులను చూసి నిర్ణయం తీసుకోవాలని అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నికల సమయంలో ఇళ్లు, రేషన్ కార్డుల విషయంలో హామీలను ఇచ్చి మోసం చేసారని, అయితే తమ ప్రభుత్వం గ్రామ సభలు పెట్టి ఎవరికి ఇళ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలనే నిర్ణయాన్ని తీసుకొనే అధికారాన్ని ప్రజలకే అప్పగించిందని ఆయన పేర్కొన్నారు.బాలానగర్ మండలంలోని పెద్దాయపల్లి, గుండేడ్, రాజాపూర్ మండలంలోని కుతినేపల్లి, బోడగుట్ట తాండా, చెన్నవెల్లి, రంగారెడ్డి గూడ, నవాబుపేట మండలంలోని రేకుల చౌడాపూర్, ఊరంచుతాండా గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన గ్రామసభల్లో పాల్గొని ప్రసంగించారు. ఇదివరకు వచ్చిన జాబితాల్లో పేర్లు ఉన్నవారికి మాత్రమే ఇళ్లు, రేషన్ కార్డులు వస్తాయని కొంత మంది చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని అనిరుధ్ రెడ్డి చెప్పారు. అయితే అర్హత ఉండి కూడా ఇళ్లు, రేషన్ కార్డులు రాని వారి పేర్లను జాబితాలో చేర్చేందుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నారని చెప్పారు. అధికారులు రూపొందించిన జాబితాల్లో తమ పేర్లు లేవని ఎవరూ బాధ పడాల్సిన అవసరం లేదన్నారు. అర్హత కలిగిన వారందరి పేర్లను గ్రామసభ ద్వారా జాబితాలోకి చేర్చిన తర్వాత గ్రామ సభ ఆమోదంతో ఆ జాబితాలను జిల్లా కలెక్టర్ కు, ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభ ఆమోదించిన జాబితాలను పంచాయితీ కార్యాలయాలలో అందుబాటులో పెడతామన్నారు. గ్రామ సభ జరిగిన సమయంలో అర్హత కలిగిన గ్రామస్తులు ఎవరైనా దూర ప్రాంతాలకు వెళ్లి



గైర్హాజర్ అయితే అలాంటి వారి పేర్లను కూడా జాబితాలో వచ్చేలా ఇందిరమ్మ కమిటీ సభ్యులు చూసుకోవాలని సూచించారు. నిజమైన పేదలకు న్యాయం చేయాలని కోరారు. అర్హత కలిగిన వారందరికీ రేషన్ కార్డులు వచ్చేలా చూడాలన్నారు. గ్రామస్తులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కూడా అధికారులకు సహకరించాలని అనిరుధ్ రెడ్డి కోరారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడికుంట శంకర్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, ఎస్ ఆర్ వెంకట్ రెడ్డి.,పెద్దపల్లి మాజీ సర్పంచ్ మెడికల్ శంకర్, గుండె మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.

మంత్రి కార్యక్రమం జయప్రదం చేయండి

నవతెలంగాణ- ఆత్మకూరు



నేడు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కార్యక్రమాలు జయప్రదం చేయాలని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ,రాష్ట్ర గౌడ సంఘం చైర్మన్ నాగరాజుగౌడ్ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలో ప్రభుత్వ ఆస్పత్రి పక్కన గల ఆయుష్మాన్ భవనంలో డయాలసిస్ సెంటర్ ను ప్రారంభిస్తారని ,అనంతరం నూతన ఆసుపత్రి భవనం కొరకు పిజెపి క్యాంపు నందు శంకుస్థాపన అనంతరం అమరచింత పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలను సందర్శిస్తారని కావున ఈ కార్యక్రమాల్లో ఉమ్మడి మండలాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

ఆందోళన అవసరం లేదు

- ప్రజాపాలన గ్రామ సభల్లో అధికారులు

నవతెలంగాణ- పెబ్బేరు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని ఎవరు కూడా ఆందోళన చెందకూడదని నిరంత రాయంగా జరిగే ఈ ప్రక్రియ ద్వారా ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందని మండల అధికారులు అన్నారు.మంగళవారం మండలంలోని భూన్యదిపూర్, గుమ్మడం, రంగాపూర్, కంచిరావుపల్లి, జానుంపల్లి, రాంపురం, రామమ్మపేట, అయ్యవారిపల్లి,పలు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామాలలోని ప్రత్యేక అధికారులు, తహసీల్దార్ లక్ష్మి, ఎంపీడీవో రవీందర్ లు పాల్గొని పథకాల అమలులో ప్రభుత్వాల తీసుకుంటున్న విధానాలను ప్రజలకు వివరించారు. ఆయా గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు గ్రామసభల్లో పాల్గొన్నారు. జనవరి 26వ తేదీ నుంచి అమలయ్యే రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు అర్హత గల లబ్ధిదారుల ఎంపిక నిమిత్తం చేపట్టిన ఈ గ్రామసభలలో అర్హత గల వారిని గుర్తించాలని, ఎవరైనా దరఖాస్తు చేసుకోని వారు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.గ్రామాలలో నిర్వహించే సమావేశాల్లో పాల్గొని అర్హత గల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో కాంగ్రెస్ నాయకులు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే సూచనల మేరకు ప్రజలకు వివరించారు.కార్యాక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ గణేష్ బాబు



నవతెలంగాణ- పెబ్బేరు

ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకో వాలని మున్సిపల్ కమిషనర్ గణేష్ బాబు అన్నారు. మంగళవారం పెబ్బేరు పురపాలక కేంద్రంలోని రెండవ వార్డు నందు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన గ్రామసభలలో భాగంగా జనవరి 26వ తేదీన అమలయ్యే నాలుగు పథకాల అర్హుల ఎంపిక గురించి గ్రామ సభలు నిర్వించడం జరిగింది అన్నారు.ఇది నిరంతర ప్రక్రియ అని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూఎవరైనా దరఖాస్తు చేసుకొని వారు ఉంటే కచ్చితంగా దరఖాస్తు చేసుకోవాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని వారు మాట్లాడడం జరిగింది.ఇ కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, పెబ్బేరు వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, రెండవ వార్డ్ కౌన్సిలర్ మంద అక్కమ్మ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు గంధం రంజిత్ కుమార్, చిన్నఎల్లరెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దయాకర్ రెడ్డి, వీరస్వామి, సునీల్, ఎల్లమ్మఉమా రెండవ వార్డ్ మహిళలు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని ఎంపీడీవో కు వినతి



నవతెలంగాణ -వీపనగండ్ల

మండల కేంద్రంలోని బీసీ కాలనీ లో డ్రైనేజ్ సమస్య పరిష్కరిం చాలని శ్రీ రామాంజనేయ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీ డీవో శ్రీనివాసరావుకు వినితి పత్రాన్ని అందజేశారు. కాలనీలల డ్రైనేజీ లేక రోడ్లమీద మురికి నీరు నిరంతరం ప్రవహిస్తుందని దీంతో దోమలు ఈగలు వ్యాలి ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని తెలిపారు. అధికారులు తక్షణమే కాలనీలలో సైడ్ డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

విధుల పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యం చేయొద్దు



నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో విధుల వైద్య సిబ్బంది నిర్లక్ష్యం చేయొద్దని ఎంసీపీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఝాన్సీ అన్నారు. మండల కేంద్రంలోని తనిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి ఆరోగ్యం మహిళా, ఈ డి డి క్యాలెండర్ హెచ్ బి ఎన్ సి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆస్పత్రిలో డెలివరీల సంఖ్య పెంచాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని.గ్రామాలలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వైద్యం అందించాలన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ నర్సింగ్ ఆఫీసర్ చందు నాయక్ డి ఈవో రాఘవేందర్ ఏఎన్ఎం జయమ్మ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బాల బాలికల హక్కుల ను పరిరక్షించాలి

నవతెలంగాణ- వీపనగండ్ల.

బాల బాలికల హక్కులను ప్రతి ఒక్కరు పరిరక్షించాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భానుప్రకాష్ అన్నారు. మండల కేంద్రంలో. జడ్పీ హెచ్ఎస్ ఉన్నత పాఠశాల లో మంగళవారం రోజు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వనపర్తి ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో, సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు భానుప్రకాష్ మాట్లాడుతూ బాలబాలికలను రక్షించుటకు బాలికల విద్య మహిళా సాధికారత సైబర్ మోసాల గురించి పల అంశాలపై అవగాహన కల్పించారు. జెండర్ ఈక్వల్ వన్ శ్రీవాణి గృహహింస చట్టం, ఫోక్సో చట్టం మహిళ యొక్క హక్కుల గురించి వివరించారు. మహిళల రక్షణ కొరకు హెల్ప్ లైన్ గురించి చైల్డ్ గేర్ గురించి 10 19 సైబర్ క్రైమ్ 19 30 ఓల్డ్ ఏజ్ పీపుల్ గురించి 14 56 7, పోలీస్ 100 వివిధ రకాల హెల్ప్ లైన్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నిజాయితీగా వార్తలు రాస్తున్న 'నవతెలంగాణ'

నవ తెలంగాణ - మదనాపురం



ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా వార్తలు రాస్తున్న నవతెలంగాణ ప్రజల మన్ననలు పొందుతూ కొనసాగుతుందని పాఠశాల ప్రిన్సిపల్ ఉస్మాన్ అన్నారు.కొత్తకోట మండల కేంద్రంలోని ఉషోదయ టాలెంట్ స్కూల్లో పాఠశాల సిబ్బందితో పాటు రిపోర్టర్ పల్లెపాగ విజయ్ కుమార్ తో కలిసి 2025 నవతెలంగాణ క్యాలెండరును ఆవిష్కరించారు. ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా ఉంటూ వార్తలను నిజాయితీగా ఉన్నదన్నారు. ఉన్నది ఉన్నట్టు రాస్తూ ..ఎన్నో పరిష్కార మార్గాలను చూపడంలో నవతెల ంగాణ దినపత్రిక ముందుదన్నారు.ఎల్లప్పుడూ అందరి అభిమానాలు ఇంకా చూరగొనాలని వారు ఆకాంక్షించారు.

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

- ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి. జయలక్ష్మి
- నల్ల చెరువు నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్ర

నవ తెలంగాణ వనపర్తి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర అధ్యక్షురాలు పి జయలక్ష్మి డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ - సీఐటీయూ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జమ్మి చెట్టు నల్లచెరువు నుండి గాంధీ చౌక్ కమాన్ ఏరియా హాస్పిటల్ రాజీవ్ చౌక్ కొత్త బస్టాండ్ మీదుగా కొత్త కలెక్టర్ కార్యాలయం వరకు ఆశా వర్కర్లు మంగళవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రకు ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పీ జయలక్ష్మి పాదయాత్రకు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2024 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫిక్సిడ్ వేతనం: ఫిబ్రవరిలో జరగబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు నెలకు రూ.18,000/- ఫిక్సిడ్ వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రమోషన్ సౌకర్యం: ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన





ఆశాలకు ఎస్ఎన్ పోస్టుల్లో ప్రమోషన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఇన్సూరెన్స్ మరియు బెనిఫిట్స్: ఆశాలకు రూ.50 లక్షల ఇన్సూరెన్స్, రూ.50 వేలు మట్టిఖర్చులు, టార్గెట్లు రద్దు చేస్తూ గతంలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. సెలవులు: ప్రతి ఆదివారం, పండగలు సెలవులుగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలి. వేతనంతో కూడిన 20 రోజులు క్యాజువల్ సెలవులు, 6 నెలల మెడికల్ సెలవులు కల్పించాలన్నారు. ప్రసూతి సెలవులు: గత ప్రభుత్వ హామీ ప్రకారం ప్రసూతి సెలవులకు వెంటనే ఆదేశాలు జారీ చేయాలన్నారు. పారితోషిక పెంపు: ఆశాలు చేస్తున్న పారితోషికంలో 50శాతం పెన్షన్ కల్పించాలన్నారు. పెండింగ్ బకాయిల చెల్లింపు,2021 జూలై నుండి డిసెంబర్ వరకు పీఆర్ ఎరియర్స్, లెప్రసీ సర్వే, పల్స్ పోలియో డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్నారు. కార్యక్రమంలో సీఐటీయూ వనపర్తి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మండ్ల రాజు పుట్ట ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎన్ రమేష్ ,సీఐటీయూ జిల్లా నాయకులు నందిమల్ల రాములు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుచ్చమ్మ ,సునీత భాగ్య ,దేవమ్మ, అనసూయ, సత్యమ్మ శ్యామల, అరుణ, మంజుల, చిట్టెమ్మ ,రమాదేవి ,అనిత ,సుజాత ,లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

మరణం ఎరగని మార్క్సిస్ట్ జీవకణం లెనిన్

- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఎం డి జబ్బార్

నవతెలంగాణ- వనపర్తి

లెనిన్ జ్ఞాపకం కాదు.. వర్తమానమని, మరణం ఎరగని మార్క్సిస్ట్ జీవకణం లెనిన్ అని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఎం డి జబ్బార్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లెనిన్ శత (100) వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. లెనిన్ చిత్రపటానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.డి జబ్బార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఎండి జబ్బార్ మాట్లాడుతూ నిరంకుశ జారు చక్రవర్తికి వ్యతిరేకంగా రష్యాలో ప్రజల తరపున నిలబడి పోరాడి 1917 కార్మిక వర్గ రాజ్యాన్ని సోషలిజాన్ని నిర్మించిన మహోన్నతమైన వ్యక్తి కామ్రేడ్ లెనిన్ అన్నారు. సోషలిజం ఫలితాలను ప్రజలకు అందించేందుకు ప్రణాళికలు రచించాడన్నారు. మానవాళి శ్రేయస్సు కోసం విరామ మెరుగక శ్రమించిన విప్లవకారుడన్నారు. 1924 జనవరి 21న తుది శ్వాస విడిచారన్నారు. నిరంతరం అధ్యయనం చేస్తూ అనేక విప్లవ రచనలు చేశాడన్నారు. ఆయన విశ్వ



కమ్యూనిస్టుగా ఆయన పయనం కొనసాగించారన్నారు.ఆయన చూపిన మార్గంలో ప్రతి కమ్యూనిస్టు కార్యకర్తగా మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఆయన ఆలోచన విధానంలో మనమందరం పయనించాలని సీపీఐ(ఎం) కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మండ్ల రాజు, జిల్లా కమిటీ సభ్యులు ఆర్ఎన్ రమేష్, నాయకులు సాయి లీల, ఉమా, మహేష్, శ్యామల, ఎస్ లక్ష్మి, సుగుణమ్మ పాల్గొన్నారు.

నిరసన ,నిలదీతల గ్రామసభలు

నవతెలంగాణ- పాన్‌గల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన లక్ష్యంతో నిరుపేదలకు భూమిలేని కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల నాలుగు పథకాలపై పానగల్ మండలం లో 10 గ్రామాలలో గ్రామసభలు అధికారులు నిర్వహించారు. గ్రామ సభలకు జిల్లా డీఆర్డిఓ, పానగల్ ప్రత్యేక అధికారి ఉమాదేవి హాజరయ్యారు. అన్నారం, తెల్ల రాళ్లపల్లి గ్రామంలో జరిగిన సభలో అర్హత లేని లబ్ధిదారుల జాబితా ఎంపిక చేసిన అధికారులను నిలదీశారు. ఇందిరమ్మకు ఆత్మీయ భరోసా ఇవ్వకుండా భూమి ఉన్నవారికి ఉపాధి పని చేయని వారికి మంజూరు చేయటం ఏంటని ప్రశ్నించారు.అన్నారం తండాలో జరిగిన గ్రామ సభలో ప్రజలకు ఎలాంటి వసతులు నీడ టెంట్లు ఏర్పాటు త్రాగునీరు



వసతి లేక ఎండలోని నిలబడి గ్రామ సభలో పాల్గొనడం జరిగింది వసతులు కల్పించకుండా గ్రామసభ ఎలా నిర్వహిస్తారని అధికారులను నిలదీశారు. ఈ కార్యక్ర మంలో డిఆర్డిఏఓ అధికారి ఉమాదేవి పానగల్ ఎంపీడీవో గోవిందరావు ఎంపీ ఓ రఘు రాము లు రెవిన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతయ్య గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

రోడ్డు భద్రతలో కుటుంబం పాత్ర కీలకం:ఎస్పీ

నవతెలంగాణ -వనపర్తి

రోడ్డు భద్రతలో కుటుంబం భద్రాచల కీలకమని జిల్లా ఎస్పీ రావుల గిరి అన్నారు. రోడ్డు భద్రత ఉత్సవాలలో భాగంగా వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయం పరేడ్ మైదానంలో జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బందికి అవగాహన నిర్వహించారు. ఈ అవగాహనా సదస్సులో ఎస్పీ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నియమాలు కేవలం వాహనదారులకే కాకుండా ప్రతి కుటుంబ సభ్యుడికి అవసరమని సూచించారు.ట్రాఫిక్ నియమాలు ఉన్నాయని, వాహనదారులకే పరిమితం అన్నది అపోహ మాత్రమేనన్నారు. తల్లిదండ్రులు, పిల్లలు, పెద్దలు అందరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. ఇది వ్యక్తిగత భద్రతకే కాకుండా కుటుంబ రక్షణకు ముఖ్యమైనదన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, కారులో సీటు బెల్టులు ఉపయోగించాలన్నారు. డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ వాడకూడదన్నారు. పిల్లలకు చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన కల్పించడం అవసరం అన్నారు. సైకిల్ నడిపేటప్పుడు, స్కూల్‌కి నడిచేటప్పుడు ట్రాఫిక్ నియమాలను పాటించేలా పిల్లలకు నేర్పించాలన్నారు. భారత్‌లో ప్రతి సంవత్సరం సుమారు 1.5 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు



కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం ట్రాఫిక్ పోలీసులే కాకుండా, ప్రతి పౌరుడి బాధ్యతతోనే రోడ్డు భద్రత సాధ్యమవుతుందనీ అన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చున్నారు. రోడ్లను సురక్షితంగా మార్చడానికి ప్రతి కుటుంబం కలిసి పనిచేయాలన్నారు. ముందుచూపు, జాగ్రత్తలు, క్రమశిక్షణతో రోడ్డు భద్రతను మెరుగుపరచవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సాయుధళ అదనపు ఎస్పీ వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వర్, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నఖిలి ధని లోన్ యాప్ ద్వార రూ,,4కోట్ల కాజేసిన సైబర్ నేరగాళ్ళు

- ముఠాలోని ముగ్గురు నిందితుల పట్టివేత
- సైబర్ క్రైం డిఎస్పీ ఎన్ బి రత్నం
- రూ,,30 లక్షల విలువైన బ్రెజ్జా కార్ , జేసీబీ, 4 సెల్ ఫోన్ లు స్వాధీనం

వనపర్తి : ఏ కష్టం లేకుండా సులువైన పద్ధతిలో డబ్బు సంపాయించాలనే దురాశతో ఆన్‌లైన్ పద్ధతిలో ధని లోన్ ఆప్ ద్వారా అమాయకులను నిలువు దోపిడీకి గురిచేశారు.లోన్ మంజూరి అయ్యిందని లేదా లోన్ కావాలంటే ఇస్తామని నమ్మించి ప్రాసెసింగ్ ఫీజుల పేరుతో అమాయకుల నుండి 4కోట్ల మేరా వసూలు చేసి మోసగించారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని సీఐ కార్యాలయంలో వనపర్తి సైబర్ క్రైం డిఎస్పీ, ఎన్.బి రత్నం, వనపర్తి సీఐ, క్రిష్ణ తెలిపిన వివరాలు ప్రకారం... పొలికేపాడు గ్రామం, గోపాలపేట మండలం, వనపర్తి జిల్లా చెందిన, కావలి శివుడు ఏ శివ 50 వయస్సు భీమయ్య, వయస్సు 28, కులం: బోయ, వృత్తి: వ్యవసాయం సొంత బావమరిది పొలికేపాడు గ్రామస్తుడైన మండ్ల వెంకటేష్ శాంతయ్య, తన ఫోన్ నెంబర్: కు ఎవరో గుర్తుతెలియని వ్యక్తి అనే ఫోన్ నెంబర్ నుంచి ఫోన్ చేసి నీకు ధని లోన్ సర్వీసెస్లో లోన్ పొందేందుకు అర్హత సాధించినారు మీకు లోన్ అవసరం ఉందా అని అడగగా, అప్పుడు ఫిర్యాది బామ్మర్ది అవసరం ఉంది అని చెప్పాగా, వారు ఫిర్యాది బామ్మర్ది వెంకటేష్ వివరాలు అన్నీ తీసుకుని లోన్ మంజూరు అయినది. లోన్ డబ్బులు మీ అకౌంట్ లోకి జమ కావాలంటే మీరు ఇన్సూరెన్స్, జీఎస్టీ, టీడీఎస్ మరియు ప్రాసెస్సింగ్ చార్జీలు ముందుగానే కట్టవలసి ఉంటుంది అని చెప్పినారు. వారు చెప్పేది నిజమేనని అతని బావమరిది నమ్మి, అతని బ్యాంక్ అకౌంట్ పనిచేయందున ఫిర్యాది వద్దకు వచ్చి నాకు లోన్ -మంజూరు అయింది. అందుకు కొన్ని డబ్బులు కట్టవలసి ఉంది, లోన్ డబ్బులు వచ్చాక నీకు తిరిగి చెల్లిస్తానని చెప్పి ఫిర్యాది SBI అకౌంట్ నంబర్: XXXXXXXXXXXX నుంచి తేదీ: 29.11.2024 నాడు మధ్యాహ్నం అందాజ ఒంటిగంట సమయంలో విడతాల వారీగా గుర్తు తెలియని వ్యక్తి పంపిన క్యూఆర్ కోడ్లకు Phonepe ద్వారా 5250/-, 5000/-, 2250/-, 9435/-, 5000/-, 5200/-, మొత్తం: 32,135/- రూపాయలు పంపించినాడు. అయినా గాని నిందితులు ఇంకా డబ్బులు పంపమని అడుగుచుండగా ఫిర్యాది కి అనుమానం వచ్చి తెలిసిన వారి ద్వారా సైబర్ పోర్టల్ 1930 కు ఫోన్ చేసి జరిగిన విషయం తెలుపగా, వారు గుర్తు తెలియని సైబర్ నేరస్తుల ద్వారా మోసపోయారని తెలియ జేయగా గోపాలపేట పోలీస్ స్టేషను కు వచ్చి రిపోర్ట్ చేశారు. సదరు, ముద్ర , ధని లోన్ app ల ద్వారా మోసపోయిన సైబర్ ఫిర్యాదులు రాష్ట్ర స్థాయిలో పెద్ద మొత్తం లో నమోదు కాగా, ఇట్టి ఫిర్యాదుల విచారణలో భాగంగా గోపాలపేట పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన కేసు విచారణను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, షికా గోయల్, DGP గారి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ గిరిధర్, గారి అధ్వర్యంలో జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ, రత్నం, ఎస్సై రవి ప్రకాష్, వనపర్తి సీఐ, కృష్ణయ్య, గోపాలపేట ఎస్సైనరేష్ , జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిబ్బంది మరియు జిల్లా పోలీసు సిబ్బంది ఉమ్మడిగా దర్యాప్తు చేసి తేదీ 20-1-2025 నాడు 55 మంది సైబర్ నేరస్తులను గుర్తించి, తేదీ. 20.01.2025 నాడు (03) ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించనైనది. అదేవిదంగా వారి వద్ద నుంచి దాదాపు 30 లక్షల , (04) సెల్ ఫోన్ లు స్వాధీన పరుచు కోనైనది. వీరందరూ రెండు తెలుగు రాష్ట్రాలలో అందాజ 10000-12000 వేల మంది కి ఫోన్ చేసి మోసాగించాలని చూశారు కానీ, దాదాపు 1000 మందిని మోసగించి, అందరూ కలసి దాదాపు నాలుగు కోట్ల రూపాయలు కాజేశారు. మిగితా నిందితుల కోసం వనపర్తి ఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యక బృందాలు గాలింపు చర్యలు చేపట్టినారు. మిగిత నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఎస్పీ తెలిపారు.

గణతంత్ర వేడుకలకు ఘనంగా ఏర్పాటు ఉండాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



నవతెలంగాణ- వనపర్తి

జనవరి 26న జిల్లాలో నిర్వహించబోయే భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 26వ తేదీన జిల్లాలో నిర్వహించబోయే భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గణతంత్ర వేడుకలను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన అధికారులకు బాధ్యతలను అప్పగించారు. గణతంత్ర దినోత్సవం రోజున బందోబస్తు, ఫ్లాగ్ మార్చ్, ఓపెన్టాప్ జీప్ ఏర్పాట్లు జిల్లా పోలీస్ శాఖకు అప్పగించారు. స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం, ప్రోటోకాల్, ముఖ్య అతిథులకు ఆహ్వానం ఆర్డీవో కు అప్పగించారు. భారీకేడింగ్, స్టాల్స్, డయాస్ ఏర్పాట్లను రోడ్లు భవనాల శాఖకు అప్పగించారు. వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను శకటాల ప్రదర్శన ఏర్పాట్లు చేయాలని, అదేవిధంగా స్టాల్స్ ఏర్పాట్లు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, జెడ్పి సీఈఓ యాదయ్య, ఏమో భాను ప్రకాష్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డిఆర్డిఓ ఉమాదేవి, ఇతర ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన



నవతెలంగాణ వనపర్తి

విద్యార్థులందరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సూచించారు. వనపర్తి జిల్లా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో మంగళవారం నిర్వహించిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా ఎస్పీ ఆర్ గిరిధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే తమ వ్యక్తిత్వాన్ని మెరుగుపరచుకొని సమాజంలో అత్యున్నతమైన పౌరులుగా తయారీ కావాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ ఈశ్వరయ్య మాట్లాడుతూ బ్యాంకులో లభించే వివిధ ఖాతాల గురించి, చిన్నతనం నుంచే బడ్జెట్ పై, ఆర్థిక ప్రణాళిక పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి ఆంజనేయులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఈ వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఈ వర్క్ షాప్ ద్వారా ఆర్థికపరమైన అంశాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. మనీ మేనేజ్మెంట్ గురించి తెలియజేశారు.ఈ వర్క్ షాప్ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. ఆంజనేయులు, ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు. డీపీఎంఎస్ భాష నాయక్ , అరుణ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా బాగా చదువుకుంటే బ్యాంకులలో అనేక రుణాలు అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకొని మంచిగా అభివృద్ధి చెందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏ ఎల్ డి ఎం సాయి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా నామిని గురించి పూర్తిగా తెలుసుకోవాలి అని సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. వనపర్తి యూనియన్ బ్యాంక్ మేనేజర్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఏటీఎం ని ఎలా వినియోగించుకోవడం, ఉద్గం పోర్టల్ పై వివరించారు. కార్యాక్రమంలో రిసోర్స్ పర్సన్ అశోక్ మరొక రిసోర్స్ పర్సన్ శేఖర్ రెడ్డి ,ట్రైనర్ శశికళ, చివరిగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శివుడు ,పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు పరిశీలన



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మండల కేంద్రంలో సుభాష్ చౌరస్తా నుండి వనపర్తి వెళ్లే రోడ్డు పనులను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం పరిశీలిం చినట్లు జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. రోడ్డు విస్తరణ పనులలో భాగంగా రోడ్డు కు అడ్డంగా ఉన్న కరెంట్ స్థంబాలను తీసివేసి, కొత్త స్తంబాలు ఏర్పాటు చేసే పనులు కొనసాగుతున్నాయి అన్నారు. అధికారులతో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ వారం రోజుల్లో పట్టణంలో శ్రీ చౌడేశ్వరి దేవి ఉత్సవాలు జరగనున్నాయని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్వరగా కరెంట్, డ్రైనేజీ పనులు పూర్తి చేసి రోడ్డు పనులు కంప్లీట్ చేయాలనీ, వారు అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రంజిత్ కుమార్, బీరం రాజశేఖర్ రెడ్డి, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-వీపనగండ్ల

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరుగుతుందని గ్రామాల మండల కేంద్రంలో తహసీల్దార్ వరలక్ష్మి, రంగవరంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, బొల్లారం, కొర్లకుంట లో ఎంఈఓ నరసింహ అన్నారు. ఆయా గ్రామాలలో ఏర్పాటుచేశారు. గ్రామ సభలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ పథకాల మంజూరైన వారి పేర్లు ఆయా గ్రామసభల్లో చదివి వినిపించారు. అనర్హులు ఎవరైనా ఉంటే గ్రామ సభ దృష్టికి తీసుకురావాలని , ఇంకా గ్రామాలలో మిగిలిపోయిన వారు అర్హులు ఉంటే గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.25న నపూర్తి అర్హుల జాబితా తయారుచేసి 26న ప్రకటించడం జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు అభిలాష్ రావు, విజయ్ నరేష్,ఏపీవో శేఖర్ గౌడ్, ఆర్ఐ కురుమూర్తి, జూనియర్ అసిస్టెంట్ రఘు, కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్, మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, నారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి మండల నాయకులు బస్వరాజ్ గౌడ్, ఎస్ రవీందర్ రెడ్డి, కొర్లకుంట గోపాల్ నాయక్ పోలీస్ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
బుధవారం | జనవరి 22, 2025 | www.navatelangana.com

సమస్యలు పరిష్కరించకుంటే ప్రజాభవన్ ముట్టడిస్తాం

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

సమస్యలు పరిష్కరించకపోతే ప్రజాభవన్ ముట్టడిస్తామని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు డిమాడ్ చేశారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ప్రకటించకపోతే ప్రజాభవన్ ముట్ట డిస్తామని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు పది కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు వర్ధం పర్వతాలు, జిల్లా సహాయ కార్యదర్శి డి.ఈశ్వర్, పొదిల రామయ్య, మల్లేష్, జిల్లా కోశాధికారి గుంపల్లి అశోక్, రైతు సంఘం జిల్లా నాయకులు లక్ష్మణ్, ఆశా వర్కర్స్ జిల్లా అధ్యక్షురాలు కళావతి, ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రజిత, ఉపాధ్యక్షురాలు స్వప్న, శ్రీదేవి, వసుంధర, ఆశా వర్కర్స్ వరలక్ష్మి, కృష్ణవేణి, సువర్ణ, శకుంతల, బాలమణి, శశికళ, శివలీల, జయ, శ్రీలక్ష్మి, షమీం తదితరులు పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కొర్ర శంకర్

నవతెలంగాణ-అచ్చంపేట

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం జడ్పీహెచ్ఎస్ తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులు రాములుపై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కొర్ర శంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల అచ్చంపేటలో టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షులు సూర్య ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గోపాల్, ఎస్‌టీయూ, జీటీఏ నాయకులు బ్రహ్మేంద్ర యాదవ్, శ్రీలత, యూటీఎఫ్ నాయకులు రామకృష్ణ, స్వామీ లాల్, చంద్రకళ, మౌనిక, రవి, ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, హలీమాబేగం, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దినచర్య పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

"ఇట్స్ మై డైరీ-ఆటిట్యూడ్ చేంజర్" అనే స్ఫూర్తి నామంతో ఆర్‌బిడీ-ఏఎల్‌యూఎంఎస్‌ఐ వెల్ఫేర్ సొసైటీ సహకారంతో దినచర్య పుస్తకాలను ప్రాథమిక పాఠశాల సింగోటం ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణప్రసాద్ మాట్లాడుతూ క్రమశిక్షణాయుత జీవనశైలి, ప్రణాళికాబద్ధమైన లక్ష్య సాధన వైపు అడుగులు, కొత్త విషయాలపై అభిరుచి లాంటివి ఏర్పడాలంటే ప్రతీ వ్యక్తికీ దినచర్య రాసుకునే అలవాటు ఉండాలన్నారు. విద్యార్థిదశ నుండే ఈ అలవాటు ఏర్పడితే చిన్ననాటి అనుభూతులు, అనుభవాలే పెద్దయ్యాక మధురమైన జ్ఞాన భాండాగారాలుగా మారుతాయన్నారు. అదేవిధంగా దినచర్య పుస్తకాలను అందించిన 'ఆర్‌బిడీ-ఏఎల్‌యూఎంఎస్‌ఐ' వెల్ఫేర్ సొసైటీ వారికి విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రావ్య, గీత, సతీష్, రాజేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

5 లక్షల ఎల్‌ఓసీ లెటర్ అందజేత



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని గుడ్లనర్వ గ్రామానికి చెందిన వట్టెం అరవింద్‌కు గత కొన్ని నెలల క్రితం అనారోగ్యానికి గురై మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మెరుగైన చికిత్స కోసం వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేక స్థానిక నాయకుడు మాజీ ఎంపీటీసీ గూడకాశన్నకు సమాచారం తెలపగా అతను స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం ఇచ్చి మెరుగైన చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.ఐదు లక్షల ఎల్‌ఓసీ లెటర్‌ను వారి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గూడకాశన్న, వట్టెం శివకృష్ణ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ-బిజినేపల్లి

ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పాలెం బస్టాండ్‌లో చోటు చేసుకుంది. మంగళవారం స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం పాలెం బస్టాండ్‌లో బస్సు ఎక్కేందుకు లతీఫ్(70) బస్టాండ్‌లోకి వచ్చాడు. హైదరాబాద్ నుంచి కొల్లాపూర్ వస్తున్న ఆర్టీసీ బస్సు పాలెం బస్టాండ్‌లోకి అతివేగంగా వచ్చి ఢీకొనడంతో లతీఫ్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన తోటి ప్రయాణికులు వెంటనే 108కి సమాచారం ఇవ్వడంతో పైలట్ వెంకటయ్య, ఈఎంటి వరలక్ష్మిల సహకారంతో ఏరియా ఆస్పత్రికి తరలించారు. అనంతరం చికిత్స పొందుతూ లతీఫ్ మృతి చెందాడని డాక్టర్లు తెలిపారు.

దరఖాస్తు ఫాములు, జిరాక్స్ కాపీలు ఉచితం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాల కోసం గ్రామసభలో దరఖాస్తు చేసుకోవడానికి గ్రామ ప్రజలకు దరఖాస్తు ఫారాలను, రేషన్ కార్డు, ఆధార్ కార్డులను తదితర జిరాక్స్ కాపీలను గ్రామంలోని చింత చెట్టు కింద ఉన్న జిరాక్స్ సెంటర్‌లో ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు ఇమాన్ గౌడ్ తెలిపారు. ఇట్టి సదవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

'అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందాలి'

ఊరుకొండ : తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దగ్గరుండి చూడాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగ సంతోష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలో కొనసాగుతున్న లబ్ధిదారుల ఎంపిక వివరాల సేకరణలో భాగంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ప్రజాపాలన- సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక వివరాల సేకరణ గురించి అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వాలు చేయలేని ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తుందని.. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి న్యాయం చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఇచ్చిన ఆదేశానుసారం.. ప్రజాపాలనలో ఉన్న లబ్ధిదారుల జాబితా ఫైనల్ కాదని.. గ్రామసభల ద్వారా అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కలిసి తీర్మానం చేసిన జాబితాలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి పంపిస్తారని గుర్తు చేశారు.

'క్రీడలతో మానసిక ఉల్లాసం'

వెల్దండ : విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో పాల్గొనడం వల్ల వారు మానసికం గా ఉల్లాసంగా ఉంటారని వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, వెల్దండ రిక్రియే షన్ క్లబ్ అధ్యక్షులు కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు జూనియర్, సీని యర్ కబడ్డీ పోటీలను నిర్వహించారు. సీనియర్స్ విభాగంలో ఏకలవ్య బాయ్స్ మొదటి బహుమతి, జడ్పీహెచ్ఎస్ బాయ్స్ వెల్దండ రెండవ బహుమతి సాధిం చారు. అలాగే సీనియర్, జూనియర్స్ బాలికల విభాగంలో కస్తూర్బా బాలికల విద్యాలయం వెల్దండ మొదటి బహుమతి సాధించారు. బాలుర జూనియర్ కబడ్డీ పోటీలలో వెల్దండ మోడల్ స్కూల్ మొదటి బహుమతి, జడ్పీహెచ్ఎస్ బాయ్స్ వెల్దండ రెండవ బహుమతి సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమం లో క్లబ్ ఉపాధ్యక్షులు యెన్నం శ్రీనివాసరెడ్డి, క్రీడా కార్యదర్శి అమర్నాథ్ యాదవ్, సభ్యులు వెంకటరమణారెడ్డి, కుమారస్వామి, తదితరులు ఆయా పాఠశాలల పీటీలు పాల్గొన్నారు.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

నవతెలంగాణ-బిజినేపల్లి



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జాతీయ జనాభా పరిశోధన బృంద సభ్యులు డాక్టర్ మాళవిక, డాక్టర్ కవిత తనిఖీ చేశారు. ప్రజలకు అందిస్తున్న సేవలు, మౌలిక సదుపాయాలు, మందుల నిలువలను, ఆస్పత్రి, ఆవరణలోని పరిశుద్ధాన్ని పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారు తీసుకుంటున్న చికిత్సల గురించి, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. బిజినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం.శివకుమార్‌ని అడిగి రికార్డులను, రిపోర్టులను తనిఖీ చేశారు. జాతీయ బృందం పర్యటన ప్రధాన ఉద్దేశం ప్రభుత్వం రూపొందించిన కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ఏ విధంగా అమలు పరుస్తున్నారని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీపీఓ రేణయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ నరసింహ, పర్యవేక్షణ సిబ్బంది రమేష్, కే.గంగ, అశోక్ కుమార్, శ్వేత, మంగ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై సందేహాలు

అధికారులను అడిగి తెలుసుకోవాలి

- ఎమ్మెల్యే వంశీకృష్ణ, కలెక్టర్ సంతోష్

నవతెలంగాణ-అచ్చంపేట

ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలపై ఎలాంటి సందేహాలు ఉన్నా ప్రజలు అధికారులను అడిగి తెలుసుకోవాలని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. మంగళవారం సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ, ఉప్పునుంతల గ్రామపంచాయతీ, అచ్చంపేట మున్సిపాలిటీ 7వ వార్డులో గ్రామసభ నిర్వహించిన గ్రామసభకు స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ హాజరై సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియను పరిశీలించారు. ఉప్పునుంతల గ్రామపంచాయతీ, అచ్చంపేట మున్సిపాలిటీ 7వ వార్డు, సభలో ఏర్పాటు చేసిన గ్రామసభకు ఎమ్మెల్యేతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు ప్రభుత్వం జనవరి 26న ప్రవేశపెట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన అర్హులైన వారిని, అనర్హులైన వారిని గుర్తించేందుకు గ్రామసభ నిర్వహించినట్లు వెల్లడించారు. రేషన్ కార్డుకు సంబంధించి గతంలో దరఖాస్తు చేయనీ వారి నుంచి గ్రామసభ ద్వారా అప్లికేషన్లు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. గ్రామసభలో ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుంచి కూడా అర్జీలు స్వీకరిస్తామన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ చిన్న ఓబులేసు, డీపీఓ రామ్మోహన్‌రావు, అచ్చంపేట ఆర్డీఓ మాధవి, మండల స్పెషల్ ఆఫీసర్ చందులాల్, ఉప్పునుంతల తహసీల్దార్ ప్రమీల, స్పెషల్ ఆఫీసర్ రమేష్, అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, తదితరులున్నారు. అలాగే మండలంలోని జోగ్య తాండ, గ్రామపంచాయతీలో ప్రజాపాలన నిర్వహించిన గ్రామసభలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. సమావేశంలో గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారి లక్ష్మీపతి, హౌసింగ్ డీఈ ఆనంద్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ రమేష్, ఏఈఓ పరమేష్, జూనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీవాణి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ ఉన్నారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజా పాలనలో భాగంగా పలు వార్డులలో ఏర్పాటు చేసిన గ్రామసభలలో నాగర్‌కర్నూల్ జిల్లా డిప్యూటీ కలెక్టర్ యాదగిరి పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషన



ర్, చైర్ పర్సన్, వార్డ్ కౌన్సిలర్, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని ముక్కిడిగుండం గ్రామంలో గ్రామసభ పంచాయతీ కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ప్రత్యేక అధికారి అగ్రికల్చర్ ఏవో, పాల్గొని ప్రభుత్వ పథకాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారి, సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి అశోక్, సీపీఐ(ఎం) నాయకులు నల్లవెల్లి క్రాంతి, మాజీ సర్పంచులు ఎస్.దశరథం, శారద లోకేష్, నాయకులు డి.బాలు, ఓ.మల్లయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కిషన్, రాజ మల్లయ్య రైతులు పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో అర్హులైన పేదలకు మొండిచేయని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన నిరుపేదలకు మొదటి విడుతలోనే సంక్షేమ పథకాలు అందజేయాలని ప్రజలు పలు డిమాండ్లతో కూడిన తీర్మానాన్ని అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో శ్రవణ్ కుమార్, ఏవో నాగజ్యోతి, కార్యదర్శి రవితేజ, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పీ.నరసింహ, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం, జగదీశ్వరరావు, దూరెడ్డి బ్రదర్స్ సురేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

తిమ్మాజిపేట : మండల కేంద్రంతో పాటు చేగుంట, అవంచ, మరికల్, కొడుపర్తి, వెంకయ్యపల్లి గ్రామాలలో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. మండల కేంద్రంలో ప్రత్యేక అధికారి డీఈఓ రమేష్‌కుమార్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. చేగుంట గ్రామసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు తమకు అందడం లేదని గ్రామ ప్రజలు అధికారులను నిలదీశారు. దీంతో కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణయ్య, ఎంపీడీవో లక్ష్మీదేవి, వ్యవసాయ అధికారి కమల్ కుమార్, ఆర్ఐ రవికుమార్, ఏపీఎం శ్రీహరి, ఆయా గ్రామాల





కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో వారు పాల్గొని నాలుగు పథకాలకు సంబంధించిన సంక్షేమాలను గ్రామసభలో ప్రజలకు వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ లక్ష్మణ్, ఏఈఈ మల్లేష్, ఏపీవో మల్లేష్, పంచాయతీ కార్యదర్శి, టెక్నికల్ అసిస్టెంట్, గ్రామప్రజలు పాల్గొన్నారు.

వెల్దండ : మండల పరిధిలోని కొట్ర, తిమ్మినోనిపల్లి, బొల్లంపల్లి, బండోన్ పల్లి, పోచమ్మ గడ్డతండా, ఉప్పల గట్టు తండా, అజిలాపూర్, కుందారం తండా గ్రామాలలో రైతు భరోసా, రేషన్ కార్డుల మంజూరుపై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న దాదాపు 200పైగా కుటుంబాల దరఖాస్తులను సంబంధిత అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడం వల్ల మాకు సంక్షేమ పథకాలు అందడం లేదని గ్రామస్తులు పలువురు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ కార్తీక్ కుమార్, ఆర్ఐ విజయలక్ష్మి, శంకర్, ఈజీఎస్ ఏపీవో ఈశ్వర్ జి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రవీణ్, గ్రామ కార్యదర్శి భాస్కర్, ఫీల్డ్ అసిస్టెంట్ చెన్నయ్య, గ్రామ నాయకులు జూలూరు బాలస్వామి, పొనుగోటి రవీందర్ రవు, కడారి శ్రీనివాస్ యాదవ్, జంగయ్య యాదవ్, మల్లయ్య ఉన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని మారేడుమాన్ దిన్నే గ్రామంలో మంగళవారం ప్రజా పాలన గ్రామసభను నిర్వహించినట్లు డిప్యూటీ తహసీల్దార్ రమేష్ నాయక్ తెలిపారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా మాజీ జడ్పీటీసీ హాజరయ్యారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో శిరీష, ఏఈఓ మల్లేష్, పంచాయతీ కార్యదర్శి, చంద్రశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్, నాగరాజు, మాజీ సర్పంచ్ కందికొండ బాలస్వామి, పి.బాలు నాయక్, అరవింద్, మాజీ ఉపసర్పంచ్ శ్రీధర్ రావు, తెలుగు సంఘం అధ్యక్షులు, పెబ్బేటి రేనయ్య టీ.వేంకట స్వామి గౌడ్, మాజీ వార్డ్ మెంబర్లు గ్రామస్థులున్నారు.

బిజినేపల్లి : మండలంలోని ఆయా గ్రామాల్లో అధికారులు మంగళవారం నాలుగు టీంలుగా విడిపోయి 8





గ్రామాల్లో లబ్ధిదారుల వివరాలను పరిశీలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కతలప్ప, ఎంపీవో నరసింహులు, డీటీ రవికుమార్, ఏవో నీతి రెడ్డి, ఏఈ జీవన్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు సందీప్, మహేష్ నాయక్, పవిత్ర, లింగారెడ్డి, సురేష్, భూపతి తదితరులు న్నారు.

తాడూరు : మండల కేంద్రంతోపాటు బలాన్‌పల్లి తదితర గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 సంక్షేమ పథకాలకు సంబంధించిన గ్రామ సభను మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో, తహసీల్దార్ కిరణ్మయి, ఆంజనేయులు, ఆర్ఐ, పంచాయతీ కార్యదర్శి, టెక్నికల్ అసిస్టెంట్, ఏఈఓలు సంబంధిత అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.అలాగే మండలం కేంద్రంలో శివాలయం దగ్గర ప్రభుత్వ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కన్వీనర్ వెనుపోతుల కాశన్న మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు నిరుపేదలందరికీ ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్డిఓకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ గ్రామ కన్వీనర్ వెన్నుపోతుల వెంకటస్వామి, రామస్వామి, చంద్రయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.







సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



సంగారెడ్డి పట్టణంలో జరిగే సీపీఐ(ఎం) నాల్గవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందికొండ గీత ప్రజలకు పిలుపునిచ్చారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో జరిగిన బొందలపల్లి గ్రామ శాఖ సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు నాల్గవ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో జనవరి 25 నుంచి 28 వరకు 4 రోజుల పాటు జరుగుతాయని తెలిపారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలలో ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) చేసిన పోరాటాలను సాధించిన విజయాలను చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయవలసిన పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. అదే సందర్భంలో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మతోన్మాత భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యంగా ఉంచి సంఘటితం చేసేందుకు భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకొనే ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజల అధిక సంఖ్యలో హాజరు అవుతారని తెలిపారు. ఈ మహాసభలలో రైతులు, మహిళలు, కార్మికులు, విద్యార్థులు తదితర వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను, చర్చించి వాటి పరిష్కారమార్గాలను, ప్రత్యామ్నాయాలను ప్రజల ముందు ఉంచుతామని రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం జరిగే ఈ మహాసభలకు సీపీఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, బీవీ.రాఘవులు రాష్ట్ర నాయకత్వం హాజరవుతున్నారని అన్నారు. 25న జరిగే బహిరంగ సభకు నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున కార్మికులు, ప్రజలు హాజరుకావాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్య, గుంపల్లి అశోక్, శాఖ కార్యదర్శి సురేష్, శివకృష్ణ, సుబ్బయ్య, శ్రీను, తిరుపతయ్య, రమేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

బల్మూరు : సీపీఐ(ఎం) రాష్ట్ర నాల్గవ మహాసభల పోస్టర్‌ను మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి శంకర్ నాయక్ మాట్లాడుతూ సీపీఐ(ఎం) నాల్గవ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి పట్టణంలో ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు జరుగనున్నాయని తెలిపారు. ఈ మహాసభలకు జాతీయ నాయకురాలు పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్, బీవీ.రాఘవులు హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఎండి.లాల్ మహ్మద్, గ్రామ కార్యదర్శి బాబర్, నాయకులు ఆంజనేయులు, రాజు, బాలీశ్వరయ్య ఉన్నారు.

అనుచిత వాక్యాలు మానుకోవాలి : ఎమ్మెల్యే

- మాజీ ఎమ్మెల్యే బాలరాజు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి
- మైలారం మైనింగ్‌కు గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుమతులిచ్చారు



నవతెలంగాణ-అచ్చంపేట

బల్మూరు మండలం మైలారం గ్రామంలో అక్రమంగా మైనింగ్‌కు గత ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందనీ, వాస్తవాలు తెలుసుకోకుండా ఇష్టానుసారంగా వాక్యాలు చేస్తే చూస్తూ ఊరుకోం.. మైనింగ్‌కు నాకు ఎటువంటి సంబంధం లేదనీ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే మాట్లాడారు. అక్రమ ఇసుక రవాణా విషయంలో తనపై తప్పుడు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం.. గత ప్రభుత్వ హయంలో గువ్వల బాలరాజు అక్రమంగా ఇసుక దోపిడీ చేసి వందల కోట్ల రూపాయలు సంపాదించుకున్నాడని ఆరోపించారు. నన్ను అక్రమ ఇసుక రవాణా చేస్తుండు అనడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో పోలీస్ వ్యవస్థలను చేతిలో పెట్టుకొని ఇష్టానుసారంగా అక్రమ కేసులు పెడుతూ నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారనీ అన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో అచ్చంపేట నల్లమల్ల ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తా అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైన అనుచిత వ్యాఖ్యలు చేసే స్థాయి బాలరాజుకు లేదన్నారు. అచ్చంపేటలో ఉన్న వనరులను తమ స్వార్ధ ప్రయోజనాల కోసం కొల్లగొట్టడం లక్ష్యంగా గత పది సంవత్సరాలు గువ్వల బాలరాజు పని చేశాడని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు క్యామ మల్లయ్య, కౌన్సిలర్ శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ కథనానికి స్పందించిన జాయింట్ కలెక్టర్ పి.అమరేందర్

నవతెలంగాణ-ఉప్పునుంతల

'నాలుగేళ్లయిన ధరణిలో అక్షర దోషం మార్చలేక పోయింద్రు' నాగర్‌కర్నూల్ జిల్లా మొదటి ధరణి రిజిస్ట్రేషన్ బాధితుడి ఆవేదన అనే కథనాన్ని నవ తెలంగాణ పత్రికలో సోమవారం ప్రచురించగా వెంటనే స్పందించిన అదనపు జాయింట్ కలెక్టర్ పి.అమరేందర్ రెవెన్యూ సంబంధిత శాఖ ఉప్పునుంతల తహసీల్దార్ ప్రమీలకు ఫోన్‌లో ఈ కథనంపై విచారణపై ఆదేశించగా ధరణి రిజిస్ట్రేషన్ బాధితుని కార్యాలయం సిబ్బంది ద్వారా ఫోన్‌లో మాట్లాడి కార్యాలయానికి స్వాగతించి సమస్యను రెండు రోజులలో పరిష్కరించే విధంగా కృషి చేస్తామని బాధితునికి వెంకటరమణకు భరోసా ఇచ్చినట్లు నవ తెలంగాణ పత్రికకు స్థానిక తహసీల్దార్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో గ్రామసభలో పాల్గొన్న కలెక్టర్ దృష్టికి నవతెలంగాణ పత్రికలో వచ్చిన కథనాన్ని బాధితుడు తీసుకుపోయాడు. కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పందించి ఆర్డీవో మాధవి, ఎమ్మార్వో ప్రమీల, ధరణి ఆపరేటర్ రాజును కలెక్టర్ పీఏ మరొకసారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

ఎన్నిసార్లు అడిగినా నా సమస్య పరిష్కారం కాలే..

నేను ఎన్నిసార్లు అడిగినా నా సమస్య పట్ల పరిష్కారం కాలేదు. అయితదిలే చేస్తాములే అన్నట్లుగా కలెక్టర్ కార్యాలయంలో చెప్పేవారు. నవతెలంగాణ పత్రికలో ధరణిలో అక్షర దోషమని వచ్చిన కథనానికి రెవెన్యూ అధికారులే స్పందించి నన్ను కార్యాలయానికి నేరుగా పిలిపించుకొని సమస్యను పరిష్కరిస్తామని తెలిపినందుకు పత్రికకు ప్రత్యేక అభినందనలు.

– కుందేళ్ళ వెంకటరమణ, మర్రిపల్లి గ్రామం.

ఐఎన్‌టీయూసీ సెక్రటరీగా గాలిబంగారి పర్వతాలు

బిజినేపల్లి : మండల కేంద్రానికి చెందిన బంగారి పర్వతాలు ఐఎన్‌టీయూసీ సెక్రటరీలుగా నియమితులయ్యారు. ఈ మేరకు ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేశారు. నేషనల్ జర్నల్ సెక్రటరీ, ఆర్‌డీ.చంద్రశేఖర్, జి.సత్యజిత్ రెడ్డి-ఐటీయూసీ ఐఎల్‌ఓ, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించి ఐఎన్‌టీయూసీ యూనియన్ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించినందుకు తమ సేవలను గుర్తించి నేషనల్ ప్రెసిడెంట్ జి.సంజీవ రెడ్డి గుర్తించి రాష్ట్ర మినిమం వేజ్ బోర్డు చైర్మన్ (ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్) జనక్ ప్రసాద్ సహకారంతో ఐఎన్‌టీయూసీ సెక్రెటరీగా నియమితులైన సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకంతో ఇచ్చినటువంటి పదవికి తప్పకుండా కాంగ్రెస్ పార్టీకి, ఐఎన్‌టీయూసీ యూనియన్‌కి, కార్మిక వర్గానికి ఎల్లవేళలా సేవ చేస్తామని తెలిపారు.

మైనారిటీ గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-అచ్చంపేట

పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకులం బాలుర పాఠశాలలో 2025-26 విద్యా సవత్సరానికి సంబంధించి 5వ తరగతిలో ప్రవేశాలకు విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె.యాదగిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 సీట్లు మైనారిటీలకు, 10 సీట్లు ఇతరులకు ఉన్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు జనవరి 18 నుంచి ఫిబ్రవరి 28 వరకు **https://cet.cgg.gov.in/tmreis** లో ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 9014030136, 7331170834, 9951430077 నంబర్లు సంప్రదించాలని తెలిపారు.

విద్యార్థులకు స్టడీ చైర్లు, బెంచ్‌లు అందజేత



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల కేంద్రం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలకు గత నెలలో నూతన డైట్‌ప్లాన్‌ను ప్రారంభించడానికి వెళ్ళిన ఎమ్మెల్యే అక్కడ ఉన్న విద్యార్థులు సర్ మాకు బెంచ్‌లు, స్టడీ చైర్‌లు లేవని చెప్పడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి సంబధిత అధికారులతో మాట్లాడి ప్రభుత్వం నుంచి వెంటనే మంజూరు చేయించారు. వాటిని మంగళవారం పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యేకు పాఠశాల ప్రిన్సిపాల్ సుమతి, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు కాంగ్రెస్ మండల అధ్యక్షులు మిద్దె రాములు, మాజీ సర్పంచ్ గంగన మౌని తిరుపతయ్య, సింగిల్ విండో మాజీ చైర్మన్ మలిశెట్టి వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ చంద్ర గౌడ్, మార్కెట్ డైరెక్టర్ ఎండి.నజీర్, డీసీసీ ఉపాధ్యక్షులు ఎండి.ముక్తార్, శాయిన్‌పల్లి మాజీ సర్పంచ్ అవంతి, శంకర్, నగేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

'అభాగ్యులకు ఆపద్బాంధవుడు అనిల్ రెడ్డి'



నవతెలంగాణ-ఊరుకొండ

ఆపదలో ఉన్న ఎంతోమంది అభాగ్యులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న ఆపద్బాంధవుడు పేదల పెన్నిధి యంగ్ టైగ ర్ డైనమిక్ లీడర్ జనహృదయనేత జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్మగోని వెంకటయ్య గౌడ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఇప్పపహాడ్ గ్రామానికి చెందిన మాడుగుల లక్ష్మయ్య(55) అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి, శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయ మాజీ చైర్మెన్ బెక్కరి రాజశేఖర్ రెడ్డిలు వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షన సహాయం కింద రూ.10వేలు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుబ్బ మల్లేష్, ఇప్పపహాడ్ గ్రామ అధ్యక్షులు బాల్‌రాజ్ గౌడ్, మాజీ సర్పంచ్ వనజ బాలస్వామి, మాజీ వార్డ్ మెంబర్ గోరటి చంద్ర శేఖర్, యువజన గ్రామ అధ్యక్షులు జెట్టి హరికృష్ణ, గ్రామస్తులు మాడుగుల రమేష్, రవితేజ, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-వంగూరు

మండలంలోని ఉల్లంపల్లి గ్రామానికి చెందిన మస్కూరి బాలమ్మ మరణించడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ యువ నాయకులు అరటి సలేశ్వరం వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. వీరి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుడ్డ బక్కయ్య, చంద్రమౌళి, శ్రీను, తిరుపతయ్య, మన్యం, శ్రీశైలం, మన్యం, తిరుపతయ్య, ఈదులకుంట తిరుపతయ్య మీనుగు శ్రీశైలం, సత్తయ్య, సైదులు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ 4

నారాయణపేట

బుధవారం | జనవరి 22, 2025 | www.navatelangana.com

మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రిని పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ నియోజక వర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళ వారం పరిశీలించారు. ఈ నెల 22 న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మక్తల్ మండలంలోని కాచ్‌వార్ గ్రామంలో జరిగే ప్రజా పాలన గ్రామ సభకు ముఖ్య అతిథిగా హాజర వుతున్నారని, ప్రభుత్వ ఆస్పత్రిని మంత్రి సందర్శించనున్న నేపథ్యంలో మంగళ వారం జిల్లా కలెక్టర్ మక్తల్ ఆస్పత్రిని పరిశీలించి అక్కడ ఏర్పాటు చేయబోయే డయాలసిస్ సెంటర్ కేంద్రంలో అవసరమైన పరికరాలు, బెడ్లు ఇతర వసతి సౌకర్యాల గురించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి ఆస్పత్రి సమన్వయకర్త డాక్టర్ మల్లికార్జున్ తో చర్చించి తగు సూచనలు చేశారు. అనంతరం ఆస్పత్రిలోని ప్రసూతి వార్డును, లేబర్ రూమ్ ను పరిశీలించారు. ఇన్ పేషెంట్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులను మాట్లాడారు. వైద్య సేవల ఎలా అందుతున్నాయని ఆరా తీశారు. అంతకుముందు కలెక్టర్ మక్తల్ శివారులోని సర్వే నంబర్ 916/2, 917/2 సర్వే నంబర్ లలో 150 పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణానికి ప్రతిపాదించిన 10 ఎకరాల స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరితో కలిసి పరిశీలించారు. ఆ స్థలాన్ని బుధవారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పరిశిలిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. రివైజ్ ఎస్టిమేట్ ప్రకారం రూ.46 కోట్లతో 150 పడకల ఆసుపత్రి తో పాటు నర్సింగ్ కాలేజ్‌ను కూడా ఇదే స్థలంలో నిర్మించేందుకు ప్రతిపాదించనట్లు వివరించారు. ఈ విషయమై ఆరోగ్య శాఖ మంత్రి తో హామీ,అనుమతి తీసుకున్నట్లు చెప్పారు. ఆస్పత్రి నిర్మాణానికి టెండర్, అగ్రిమెంట్ కుడా పూర్తయిందని ఎమ్మెల్యే తెలపగా ఎన్ని బ్లాకుల్లో ఆస్పత్రి భవనం నిర్మాణం చేపడతారని కలెక్టర్ టీజీ ఎంఐడీసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. 5 బ్లాకుల్లో నిర్మించే ఆస్పత్రి భవన నిర్మాణ ప్లాన్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్ కుమార్, మక్తల్ మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్, ఆర్. ఐ. రాములు, సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డునెంబర్ 1, మక్తల్ మండలం కర్ని గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి పాల్గొని మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ పథ కం ద్వారా సొంతింటి కల నెరవేరుస్తామని అన్నారు. గ్రామసభలలో ఇందిర మ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,రేషన్ కార్డులు, రైతు భరోసాకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను ప్రకటించారు. ఈ జాబితాలో పేర్లు రానీ లబ్దిదారులు ఎవరైనా ఉంటే, గ్రామ సభలో వారి నుంచి దరఖాస్తు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ ధ్యేయన్నారు. ఇది నిరం తర ప్రక్రి య అని గ్రామ సభకు హాజరు కాని వారు ఎవరైనా ఉంటే మండల కేంద్రంలో ఉండే ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.



నవతెలంగాణ - క్రిష్ణా

అర్హులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందని మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మండల కేంద్ర ంలోని చేగుంట గ్రామంలో నిర్వహి ంచిన గ్రామసభకి ఎమ్మెల్యే హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని, అందులో భాగంగా నాలుగు పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదని ఇదే నెల 26న ఆ నాలుగు రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులో పథకాలను అందిస్తుందని అన్నారు. మొదటి విడతగా పారదర్శకంగా గ్రామసభల్లోనే ఎంపిక జరుగుతుందని అన్నారు. పేర్లు రానివారు దిగులు చెందవలసిన అవసరం లేదని, రెండో విడతల్లో మరికొందరికి సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు. మండలంలోని గుడెబల్లూర్, ఖాన్ దొడ్డి, గుర జాల గ్రామంలో నాలుగు పథకాలకి అర్హులను పారదర్శకంగా ఎంపిక చేసినట్లుఅధికారులు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ బీ వెంకటేష్, ఎంపీడీవో జానయ్య, ఏవో సుదర్శన్ గౌడ్, పీఆర్ఏ ఈ మారుతి, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - మరికల్

మరికల్ పట్టణంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు.. మంగళవారం మరికల్, పల్లె గడ్డ, తీలేరు, రాకొండ, గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో తహసల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో కొండన్న, ఏపీవోపావని, అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు.. నిరుపేదలకి ఆయా పథకాలలో ప్రకటించిన లబ్దిదారుల జాబితా వివరాలను పరిశీలించి మరోసారి ధ్రువీకరించి ఫైనల్ జాబితా ఖరారు చేయనున్నట్లు గ్రామసభలో తెలిపారు. నాలుగు గ్రామాల పంచాయతీ సెక్రెటరీ ప్రజాపాలన గ్రామసభ లిస్టు చదివి వినిపించారు. మరికల్ గ్రామపంచాయతీ సెక్రటరీ శ్యాంసుందర్ రెడ్డి ప్రజా పాలన గ్రామసభ 4 పథకాలు, లబ్ధిదారుల ఎంపిక లిస్టు ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, లబ్ధిదారుల పేర్లు గ్రామ సభలో చదివి వినిపించారు.10 నిమిషాల పాటు గ్రామసభ రసాభసగా మారింది. అఖిలపక్ష నాయకులు ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు ఏ విధంగా వేశారని ప్రశ్నించారు. ఈ అంశంపై జెడ్పీ సీఈవో భాగ్య లక్ష్మి జోక్యం చేసుకొని కలెక్టర్ ప్రభుత్వ ఆదేశాల మేరకు.. కమిటీలు వేయడం జరిగిందని అన్నారు. ఈ పథకాలు నిరంతర ప్రక్రియ అని గ్రామసభలో తెలిపారు. పంచాయతీ సెక్రటరీ నాలుగు పథ కాల ఆత్మీయ భరోసా, భూమి లేని వ్యవసాయ కూలీలకి సంవత్సరానికి రూ.12,000 వేలు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకం అమలు చేయ బడుతుం దన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకం లో నమోదు చేసినా 2023-2024 ఆర్థిక సంవత్సరానికి కనీసం 20 రోజులు పని చేసి ఉండాలని, భూమిలేని వ్యవసాయ కుటుంబానికి ఆర్థిక సాయం అందించుట కోసం ఈ పథకం కింద పేద ప్రజలకు వర్తించాలని సభలో తెలిపారు. గ్రామ సభలో కొత్త రేషన్ కార్డులు జాబితాలను వెల్లడించారు. మరికెల్ పంచాయతీ గ్రామసభ ఎంపీడీవో ఎంపీడీవో కొండన్న, పల్లె గడ్డ గ్రామపంచాయతీ గ్రామ సభలో తహసీల్దార్ అనిల్ కుమార్, తీలేరు గ్రామపంచాయతీ గ్రామ సభలో ఏపీవో పావని, రాకొండ గ్రామ పంచాయతీ గ్రామసభలో స్పెషల్ ఆఫీసర్ అగ్రికల్చర్ ఆఫీసర్ పరుశురాం, అధికారులు పంచాయతీ సెక్రటరీ, స్పెషల్ ఆఫీసర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ప్రజా ప్రతినిధులు అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు

డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తికి ..

ఒక రోజు జైలు శిక్ష : ఎస్ఐ

నవతెలంగాణ - నారాయణపేట

డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తికి ఒక రోజు జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధించినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో 19-1- 2025న నారాయణపేట పోలీసులు వాహనాల తనిఖీల్లో పట్టుబడ్డ వెంకటేష్ తండ్రి మహ దేవప్ప, పరమేశ్ పల్లి గ్రామం, కర్ణాటకకు చెందిన వ్యక్తికి డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించగా 31 శాతం వచ్చినందున కోర్ట్ డ్యూటీ అధికారి అరవింద్ మంగళవారం జేఎఫ్‌సీఎం కోర్టు నారాయణపేట జడ్జీ సయ్యద్ జకీహ్ల సుల్తాన ముందు హాజరు పరచగా వెంకటేష్‌కు ఒక రోజు జైలు శిక్షతో పాటు రూ.1000 జరిమానా విధించడం జరిగిందని నారాయణపేటటౌన్ ఎస్ఐ తెలిపారు.

రేపు గ్రామసభ

ఊట్కూర్ : మండలకేంద్రంలో గురువారం ఉదయం 9 గంటలకు గ్రామ పంచాయతీ వద్ద ఇందిరమ్మ ఇండ్లు , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , రైతు భరోసా,రేషన్‌కార్డులకు సంబంధించి లబ్ధిదారుల ఎంపికపై గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు లింగంలు మంగళవారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు , గ్రామ పెద్దలు , మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

గ్రామసభలు విజయవంతం



నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా ,రేషన్ కార్డుల లబ్ధిదారుల అర్హతపై మొదటి విడతగా మంగళవారం నిర్వహించిన గ్రామసభలు విజయవంతమయ్యాయి. మండలంలోని పగిడిమారి, అమీన్‌పూర్ , కొల్లూర్, సమస్తాపూర్ , పెద్ద జట్రం , అవుస లోనిపల్లి , తిమ్మారెడ్డిపల్లి, ఓబ్లాపూర్ గ్రామాలలో గ్రామ సభ నిర్వహించారు.ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ప్రభుత్వ సూచ నలు, నిబంధనలు ప్రకారం అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో ఎంపీడీవో ధనుం జయ గౌడ్ , తహసీల్దార్ చింతా రవి , వ్యవసాయ శాఖ ఏవో గణేష్ రెడ్డి , ఎం ఎల్ ఎన్ రాజుతో పాటు ఆయా గ్రామాల పంచా యతీ కార్యదర్శులు, గ్రామ నాయకులు , గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

- ఆందోళన చెందొద్దు.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- ఎమ్మెల్యే, కలెక్టర్





నవ తెలంగాణ - నారాయణపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 26 నుం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులందరికీ వర్తిస్తాయని ఎవరూ ఆందోళన చెందవద్దని, ఇదో నిరంతర ప్రక్రియ అని నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు.. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని 7వ వార్డు అశోక్ నగర్ లో ప్రజా ప్రభుత్వ ప్రజాపాలన వార్డు సభను కలెక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముందుగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా అమలు చేసే నాలుగు పథకాల కోసం తహసీల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాలలో పేపర్, డెస్క్ వర్క్ పూర్తి చేసి వార్డు, గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2024 సంవత్సరంలో నిర్వహించిన వార్డు, గ్రామ సభలలో ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకున్నారని, ఆయా దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో అధికారులు పరిశీలించడం జరిగిందని, ఈ నెల 26 నుంచి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్తగా నాలుగు పథకాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కొత్త పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, దరఖాస్తు చేయని వారు మున్సిపల్ వార్డులు, గ్రామా లలో నాలుగు రోజులపాటు నిర్వహించే వార్డు, గ్రామ సభలలో మళ్లీ దరఖాస్తు చేసుకో వాలని కలెక్టర్ సూచించారు. నాలుగు రోజుల తర్వాత కూడా తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజాపాలన కేంద్రాలలో ఎప్పుడైన దరఖాస్తు చేసుకోవచ్చని తెలి పారు. అర్హత ప్రకారం రేషన్ కార్డులు వస్తాయని, అలాగే సొంత స్థలాలు ఉన్న వారితోపాటు, స్థలాలు లేని వారినీ సర్వే చేసి ప్రభుత్వం ఇం దిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా ఫోటోలు తీసుకోవడం జరిగి ందని, పరిశీలన కూడా చేశారని, ఒకటి తర్వాత ఒకటి సెలెక్షన్ చేస్తారని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు వర్తి స్తుందని, భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయాన్ని భూ భారతి రికార్డుల ప్రకారం ఇస్తారని అన్నారు. సభలలో అభ్యంతరాలు ఇవ్వవచ్చన్నారు. పాత దరఖాస్తులను ఎమ్మెల్యేకు అందజేయవచ్చని, ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగు తుందన్నారు. జిల్లా కేంద్రంలోని 7 వ వార్డు నుంచి సభను ప్రారంభించారు. ఈ సభలో ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. వార్డు పరిధిలో పార్కు ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్ సునీతను కలెక్టర్ ఆదేశించారు. అయితే వార్డు కౌన్సిలర్ సలీం కోరినట్టు పార్కులో మహిళలకు సందర్శన వేళలను ప్రత్యేకంగా కేటా యించాలని సూచించారు. ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి మాట్లాడుతూ 7 వ వార్డు అంటే తనకు ప్రేమ ఎక్కువ అని, ఈ వార్డు ప్రజలు కూడా తన పట్ల అంతే ప్రేమ చూపారన్నారు. జాబితాలో పేరు లేకపోయినా కొం టర్లు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని, ఇదో నిరంతర ప్రక్రియ అన్నారు. ఐదేళ్లలో అందరికీన్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు వస్తాయన్నారు. కొన్నేళ్ళ నుంచి కుటుంబాల సంఖ్య పెరిగినా.. కొత్త కార్డులు గత ప్రభుత్వాలు ఇవ్వలేదని, అలా ంటి వారందరూ ఇప్పుడు దరఖాస్తు చేసుకోవచ్చని సూచిం చారు. వార్డు సభలంటే సాధారణంగా పట్టణ ప్రాంతాలలో ఎక్కువ జనం రారని, కానీ 7వ వార్డు ప్రజలు సభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేసినందుకు ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. వార్డులోలబ్ధిదారులు చాలామంది ఉన్నారనీ, ఎక్కువగా రేషన్ కార్డులు, ఇళ్ల కోసమే దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. చివరగా వార్డ్ కౌన్సిలర్ సలీం కాలనీలోని ఎల్.ఐ.జీ క్వార్టర్లలో ఎన్నో ఏళ్లుగా ఉన్నవాళ్లకు పట్టాలు ఇవ్వాలని, వార్డులో సొంత అంగన్‌వాడీ భవనాన్ని నిర్మించాలని కలెక్టర్, ఎమ్మెల్యేను కోరారు. అంతకుముందు ఆ వార్డు కమ్యూనిటీ హాల్‌కు అవసరమైన ఫర్నిచర్ కోసం ఎమ్మెల్యే తన సొంత నిధులను కేటాయించగా ఆ నిధులతో కొనుగోలు చేసిన ఫర్నిచర్‌ను, కమ్యూనిటీ హాల్‌ను కౌన్సిలర్ సలీమ్‌తో కలిసి వారు పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందు తాయని ఎమ్మెల్యే అన్నారు. పట్టణంలోని 5వ వార్డు కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన వార్డు సభకు హాజరై మాట్లాడారు. వార్డులో ఇండ్లు ,రేషన్ కార్డుల దరఖాస్తులే ఎక్కువ ఉన్నాయని, ఎవరికైనా తమ గ్రామాలలో భూములు ఉంటే రైతు భరోసా కూడా వర్తిస్తుందని చెప్పారు. రాష్ట్ర ముఖ్య మంత్రి అర్హులందరికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అయితే జరిగిన వాటికంటే, జరగని వాటి గురించి ఎక్కువగా చెప్తారని, రాష్ట్ర ప్రభుత్వం ఇంతకు ముందు అమలు చేసిన ఉచిత కరెంట్, సబ్సిడీ గ్యాస్ పథకా లు అందరికీ వర్తించాయని, కొంతమందికి అందలేదని, వారు దరఖాస్తు చేసుకునే సమయంలో చేసిన చిన్న చిన్న పొరపాట్ల వల్ల ఆ పథకాలు అందకపోయి ఉండవచ్చని అన్నారు. ఎప్పుడో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయంలో జారీ చేసిన రేషన్ కార్డులే తప్పా, మళ్లీ ఏ ప్రభుత్వాలు ఇవ్వలేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త కార్డులు ఇస్తుందన్నారు. ఇది ఎప్పటికీ ఉంటుందని, కొత్త రేషన్ కార్డులతో పాటు, పాత కార్డులలో మిగిలిపోయిన కుటుంబ సభ్యుల పేర్లను కూడా నమోదు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రారంభంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తనది ఇదే వార్డు అని, మొన్నటి వరకు తాను పరీక్షలు రాశానని, మళ్ళీ వచ్చే నెల 4 న కూడా మరో పరీక్ష ఉందని, ఆ పరీక్ష రాసిన తర్వాత ఇక్కడే ఉంటానని వార్డు వాసులకు హామీ ఇచ్చారు. తాను పరీక్షలలో పాస్ కావాలని మీరంతా దేవుణ్ణి మొక్కాలని, లేదంటే తాను పరీక్షలు రాయాల్సి వస్తుందనిచెప్పడంతో సభలో నవ్వులు విరిశాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, మార్కెట్ చైర్మన్ ఆర్.శివరెడ్డి, మున్సిపల్ కమిషనర్ సునీత, ఆయా వార్డుల అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు, ముఖ్యనాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల మహా పాదయాత్ర విజయవంతం





నవతెలంగాణ - నారాయణపేట

ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు చెల్లించాలని అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో నిర్ణయించి అమలు చేయాలని కోరుతూ మంగళవారం నారాయణపేట మండల పరిధిలోని గడ్డమీది అప్పక్ పల్లి నుంచి నారాయణపేట జిల్లా కలెక్టరేట్ వరకు పది కిలోమీటర్ల మేర 350 మంది ఆశా కార్యకర్తలు సీఐటీయూ ఆధ్వర్యంలో మహా పాదయాత్ర కలెక్టరేట్ వరకు నిర్వహించారు. ఆశా కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని ఏవో హామీ ఇచ్చారు. అనంతరం జరిగిన సభలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు జీ.వెంకట్రామారెడ్డి, బాల్‌రామ్, యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలమణి , జిల్లా కార్యదర్శి గౌరమ్మ ప్రసంగించారు. ఎన్నో సంవత్సరాల నుంచి పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు కనీస వేతనం ఇవ్వకుండా పారితోషికం పేరుతో కేవలం రూ.9,750 నెలకు ఇస్తూ ప్రభుత్వమే వెట్టిచాకిరీ చేయించు కుంటుందని విమర్శించారు. గత ప్రభుత్వ హయంలో ఆశాలు పెద్ద ఎత్తున ఆందోళన చేసిన కనీస వేతనం అమలు చేయలేదని విమర్శించారు. 15 రోజులపాటు సమ్మె చేయగా అప్పట్లో కాంగ్రెస్ నాయకులు ఆశా కార్యకర్తల సమ్మె శిబిరానికి చేరుకొని అధికారంలోకి వస్తే ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.18 వేలు ఇస్తామని పేర్కొన్నారని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు 24 గంటల పాటు వైద్యం అందించడంలో అందుబాటులో ఉండి పనిచేస్తున్న ఆశా కార్యకర్తల శ్రమను ప్రభుత్వాలు గుర్తించాలని అన్నారు. అంతకుముందు మహా పాదయాత్ర చేస్తూ కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్తున్న సమయంలో మున్సిపల్ పార్కు దగ్గర పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా ఆశా కార్యకర్తలు పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ కలెక్టరేట్‌కు చేరుకొని తమ డిమాండ్లతో కూడుకున్న వినతిపత్రాన్ని అందజేస్తామని తెలపడంతో కలెక్టరేట్ గేటుకు చేరుకొని నినాదాలుచేశారు. ఆశాకార్యకర్తలకు పీఎఫ్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని, ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తిచేసిన ఆశా కార్యకర్తలకు ఏఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్లు కల్పించాలని, గతంలో 15 రోజుల సమయం సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, గతంలో ఇచ్చిన హామీ మేరకు ఆశాలకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు రూపాయలు, మంటి ఖర్చు రూ.50 వేలు అమలు చేయాలని , 2024 డిసెంబర్ 10న వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ ఇచ్చిన హామీ మేరకు పండగ సెలవులు, ఆదివారం సెలవులు అమలు చేయాలని, రిటర్మెంట్ అవుతున్న ఆశలకు పదవీ విరమణ బెనిఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలని, గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశలకు మెటర్నిటీ సెలవులు అమలు చేయాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఏవో జయ సుధకు అందజేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జోషి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ ప్రసంగించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు నరహరి, పవన్, మహేందర్, ప్రజానాట్య మండలి నాయకులు హన్మంతు, శివ కుమార్, ద్దతు, మహా పాదయాత్రలో వివిధ పీహెచ్ సీల నుంచి ఆశ యూనియన్ నేతలు ఉమాదేవి, రేణుక, రాధిక, భాగ్యమ్మ కల్పన, స్వాతి శ్రావణి, లక్ష్మి, లావణ్య, రాధిక, గౌరీక, అరుణ, లక్ష్మి ,శశికళ, రాధిక, శాంతమ్మ, స్వాతి తదితరులతోపాటు 350 మంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్టీలెవెల్ మార్కెటింగ్ స్కీంలతో ..

అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ



నవ తెలంగాణ - నారాయణపేట

మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీంల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల సొమ్ము దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు రోజు, రోజుకి కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగా చేసుకోనేందుకు సైబర్ కొత్త పంథాలను ప్రయో గిస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీంలతో పాటు పిరమిడ్ లాంటి స్కీంల ద్వారా ప్రజల నుంచి డబ్బును దోచేస్తున్నారన్నారు. ఈ స్కీంల ప్రధాన లక్ష్యం విలాసవంతమైన వస్తువులు అందజేస్తామని, సొంత ఇంటి కలను నేరవేరుస్తామని, విదేశీయాత్రలకు పంపిస్తామని మోసపూరితమైన వాగ్దానాలతో ఈ స్కీంలను నిర్వహిస్తున్న సైబర్ నేరగాళ్లు మొదటగా కొంత రుసుముతో ప్రాథమిక సభ్యత్వాన్ని కల్పించి సభ్యత్వం పొందిన వారితో మరికొంత మంది వ్యక్తులను సభ్యత్వం కల్పిచే ఎక్కువ మొత్తం పెట్టిన పెట్టు బడికి రెట్టింపు వస్తుందని, ఎక్కువ మొత్తంలో సభ్యులను సభ్యులుగా చేర్పిస్తే పెద్ద మొత్తంగా డబ్బు వస్తుందని ప్రజలను మభ్యపెడుతూ కోట్లల్లో డబ్బు కొల్లగొట్టడం ఈ మల్టీ లెవెల్ స్కీంల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలు ముందుగా ఇది గుర్తించి ముఖ్యంగా సైబర్ నేరగాళ్ళు ప్రజల అత్యాశను తమ అయుధాలు మార్చుకొని సామాజిక మాద్యమాలు, మెయిల్స్ ద్వారా,ఇతర ప్రచార సాధనాల ద్వారా ప్రజల బలహీనతలను లక్ష్యంగా చేసుకొని ప్రజల దృష్టిని ఆకర్షించే రీతిలో ప్రకటనల పట్ల ప్రజలు మోసపోవద్దని సూచించారు. ఇలాంటి స్కీం పట్ల అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంటుందని. ఎవరైన స్కీంల ద్వారా మోసపోయినట్లుగా భావిస్తే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు గాని లేదా https://www.cybercrime.gov.in అనే వెబ్‌సైట్‌లో కానీ సమీప పోలీస్ స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేయవచ్చని ఎస్పీ సూచించారు.

ఎంపీడీవోకు సన్మానం



నవ తెలంగాణ - ఊట్కూర్

నారాయణపేట జిల్లా మండల అభివృద్ధి అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులుగా ఉట్కూరు ఎంపీడీవో ధనుంజయ గౌడ్ ఎంపిక కావటం పట్ల మంగళవారం మండలంలోని పగిడిమారి గ్రామంలో గ్రామసభకు వచ్చిన ఎంపీడీవోను గ్రామసభ అనంతరం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల నాయకులు అలిమ్ ఎంపీడీఓను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాధితకుటుంబానికి రూ.20లక్షలు ఇవ్వాలి

- రఘువీర్ యాదవ్



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలం సింగారం క్రాస్ రోడ్డు దగ్గర సోమవారం స్పెషల్ బస్సు డ్రైవర్ అతివేగం, అజాగ్రత్తగా బస్సు నడిపినందున ఆ బస్సు ముందు టైర్ కింద పడి మరణించిన మహిళ బాధితు రాలికి నష్టపరిహారం కింద బాధిత కుటుంబ సభ్యులకు రూ. 0 లక్షలు మంజూరు చేయాలని, వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఆర్టీసీలో ఉద్యోగ అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వ సహాయ మాజీ న్యాయవాది రఘువీర్ యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బస్సు డ్రైవర్‌ను వెంటనే ఉద్యోగం నుంచి సస్పెండ్‌చేసి విచారణ జరిపించి మరోసారి ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించాలని కోరారు. ముఖ్యంగా సంక్రాంతి తర్వాత కూడా పండుగల పేరిట స్పెషల్ చార్జీలను వసూలు చేస్తున్న నారాయణపేట డిపో మేనేజర్‌తో పాటు తెలంగాణలోని ఎక్కడెక్కడ అయితే ఇంతవరకు ప్రత్యేక బస్సుల పేరిట అధిక చార్జీలను వసూలు చేస్తున్న సంబంధిత ఆర్టీసీ అధికారులను సస్పెండ్ చేసి రేట్లను తగ్గించాలని డిమాండ్ చేశారు.

గో ఆధారిత వ్యవసాయం అవగాహన

నవతెలంగాణ - మక్తల్

గో ఆధారిత వ్యవసాయంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా శిక్షణ ప్రముఖ్ రాజవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో ఉన్న ప్రయోజనాలపై సవివరంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర గోసేవ ప్రముఖ్ ఆకు తోట రామ రావు , జిల్లా గోసేవ ప్రముఖ్, గంగుల ముకుందరెడ్డి, కొండయ్య, గ్రామ పెద్దలు , రఘు ప్రసన్న భట్, రవీందర్ రెడ్డి, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నియంత్రించవచ్చు

- ట్రాఫిక్ పోలీసులు నరేష్, రాజు



నవ తెలంగాణ - నారాయణపేట

రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. మంగళవారం జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీస్‌లు నరేష్, రాజు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు కేవలం వాహనదారులకే కాకుండా ప్రతి వ్యక్తికి అవసరమని సూచించారు. ట్రాఫిక్ నియమాలు వాహన దారులకే పరిమితం అన్నది అపోహ మాత్రమేనని, తల్లిదం డ్రులు, పిల్ల లు, పెద్దలు అందరూ ట్రాఫిక్ నిబంధ నలను పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించ వచ్చునన్నారు. ఇది వ్యక్తిగత భద్రతే కాకుండా కుటుం బ రక్షణకు ముఖ్యమైందని , వాహన దారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించి, కారులో సీటు బెల్టులు ఉపయోగించాలన్నారు. డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ వాడకూడదని, ప్రతి ఒక్కరూ సైకిల్ నడిపే టప్పుడు, స్కూల్‌కి, మార్కెట్ కి వెళ్ళేటప్పుడు, నడిచే టప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాల్లో చాలామంది ప్రాణాలు కోల్పో తున్నారని, కేవలం ట్రాఫిక్ పోలీసులు, వాహన దారులే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత తోనే రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు నరేష్, రాజు, ఆంజనే యులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు..

అభయాంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి కృషి

- రాజ్‌కుమార్‌రెడ్డి



నవ తెలంగాణ - ధన్వాడ

అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి కృషి చేస్తున్నామని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్‌కుమార్‌రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కానుకుర్తి గ్రామంలోని పురాతన అభయాంజనేయ స్వామి దేవా లయ పునఃనిర్మాణంలో భాగంగా దేవాలయ శిఖర నిర్మాణానికి మంగళవారం రాజ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అభయాంజనేయ స్వామి దేవాలయ శిఖర నిర్మాణానికి తమ ఫౌండేషన్ తరుపున రూ.11 లక్షలను కేటాయించి నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అందులో భాగంగా మంగళవారం శిఖర నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని పేర్కొన్నారు. అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా ఆలయ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. దేవాలయ శిఖర నిర్మాణానికి హాజరైన డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డిని నిర్వాహకులు, గ్రామస్తులు శాలువా, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు జ్ఞానేశ్వర్, ఆవుటి భస్వరాజ్, బజరంగ్ దళ్ కార్యకర్తలు, యువకులు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, వై.సంతోష్, మధు సూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్, నర్సింహులు, ఎం.సంతోష్, శివరాజ్, వెంకటప్ప, నందు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

• కలెక్టర్ బీ.ఎం. సంతోష్



ఇటిక్యాల - నవతెలంగాణ

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. మంగళవారం జోగు శాంబ గద్వాల్ జిల్లా ఇటిక్యాల మండలం వేములగ్రామ రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సభల్లో సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించి, లబ్ధిదారుల ప్రాథమిక జాబితాను చదివి అర్హులను మాత్రమే ఎంపిక చేయాలని అధికారులకు సూచిం చారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల పథకాల అమలుకు సంబం ధించిన అన్ని రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించి అవి సక్రమంగా నిర్వహించబడుతున్నాయో లేదో తనిఖీ చేశారు. ప్రతి రిజిష్టర్లో వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని, ఎటువంటి లోపాలు లేకుండా సమాచారం పూర్తి స్పష్టంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభల్లో తీసుకున్న అభ్యంతరాలు, సర్వేలో మిస్ అయిన వారి దరఖాస్తులను స్వీకరించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. గ్రామసభ ప్రక్రియలో ఎలాంటి లోపం లేకుండా అన్ని వివరాలను సక్రమంగా డేటా ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉంటే అధికారులకు తెలియజేయాలని, జాబితాలో పేరు లేకపోతే తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఎంపీడీఓ జుబేర్ మోహినుద్దీన్,ఎ.ఈ.ఓ, పంచాయితీ సెక్రటరీ,తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

• ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



క్రీడల్లో గెలుపోటములు సహజం అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా.. గద్వాల జిల్లా కేంద్రంలోని ఒంటేల పేటలో వంట భాస్కర్ ఆధ్వర్యంలో ఓంటేల పేట ప్రీమియర్ లీగ్ సీజన్ -2, సీఎస్‌పీఎల్ క్రికెట్ టోర్న మెంట్‌ను ఎమ్మెల్యే మంగళవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేయడం జరిగింద న్నారు. విద్యతో పాటు క్రీడా రంగాల్లో కూడా నైపుణ్యత కలిగి ఉండాలన్నారు. క్రికెట్, కబడ్డీలలో గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో క్రికెట్ పోటీలలో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్‌లో క్రీడాకారులు ఇండియా క్రికెట్ టీమ్‌కు కూడా సెలెక్ట్ కావాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాలలో యువత చదువు తో పాటు క్రీడారంగంలో నైపుణ్యం కలిగి ఉండాలన్నారు. క్రీడలతో శారీరక ంగా మానసి కంగా దృఢత్వం లభిస్తుందన్నారు.క్రికెట్ క్రీడల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్ర ,జా తీయ, అంతర్జా స్థాయిలలో క్రీడల్లో పాల్గొని వార్డ్, తల్లిదండ్రులకు గద్వాలకు పేరు ప్రతిష్టలు తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని కోరారు.క్రీడా కారులు సోదరభావంతో కలిసిమెలిసి ప్రదర్శించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్‌చైర్మన్ కురువహనుమంతు తదితరులు పాల్గొన్నారు.

'పిల్లలను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవు'

నవతెలంగాణ - గట్టు



పిల్లలను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని ఉపాధ్యాయులు సూచిం చారు. మంగళవారం మండలంలోని మాచెర్ల, బలిగెర, గ్రామాలలో పదవ తరగతిలో డ్రాపౌట్ అయినా పిల్లలకు చదువు విలువలను వివరించారు. గ్రామాలలో వారి తల్లితండ్రులకు పిల్లలకు కౌన్సెలింగ్ ఇచ్చారు. షాపులో యజ మానులతో అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ మెకానిక్ షాప్ లో, కిరాణం షాప్ హోటలలో ,వివిధ పనులలో పిల్లల్ని పెట్టుకుంటే వాటిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . అంతే కాకుండా పిల్లలు మంచిగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థి తల్లిదండ్రులకు సూచించారు. ఇలా మధ్యలో చదువు ఆపేసి వారి భవిష్యత్తు నాశనం అవుతుందని ఉపాధ్యాయులు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంబాబు , ఎస్ ఐ విజయ్, బాలల సంరక్షణ అధికారులు పద్మ, నవీన్ కుమార్ , లేబర్ డిపార్ట్మెంట్ మొహిన్ పాషా, కానిస్టేబుల్స్ నరేష్, మంజుల, సీఆర్పీలు రమేశ్ గౌడ్, ఎం వీ ఎఫ్ వాలంటరీ శృతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ కేసుపై డీఎస్పీ విచారణ

నవతెలంగాణ - గట్టు



మండల పరిధిలోని సలికాపురం గ్రామంలో ఎస్సీ ఎస్టీ కేసు పైన గద్వాల డీఎస్పీ మొగులయ్య మంగళవారం విచారణ చేపట్టారు. అక్కడున్న గ్రామ స్తులతో మాట్లాడారు. అనంతరం ఆయన మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను సంద ర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పోలీసులపై నమ్మకం ఉండాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అదేవిధంగా 100 నుంచి ఫోన్ వస్తే త్వరగా స్పందించాలని సూచించారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఎస్ఐ కేటీ మల్లేష్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెంచికల పాడు,ఆరగిద్దెలో ..
లక్ష డప్పులు.. వేయి గొంతుల కళా ప్రదర్శన

నవతెలంగాణ - గట్టు



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు ఏసన్న ఆధ్వర్యంలో మంగళవారం గట్టు మండలంలోని పెంచికల పాడు,ఆరగిద్దె గ్రామాలలో లక్ష డప్పులు.. వెయ్యి గొంతులు స్టేట్ కో ఆర్డినేటర్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి ఎస్. డప్పుస్వామి కళాబృందం చే ఎస్సీ వర్గీకరణపై కళాకారులు ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు. ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ నగరంలో అంబేద్కర్ సచివాలయం ఎదుట లక్ష డప్పులు.. వెయ్యి గొంతులు మహా ప్రదర్శనకు భారీ ఎత్తున సంకన డప్పును తీసుకొచ్చి ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బండారి తూమ్ డేవిడ్ , గంగిమాన్ దొడ్డి సంతోష, బలిగేర సామేలు, సుదర్శన్, తిమ్మప్ప, సంకరప్ప, లక్ష్మప్ప, చిన్న తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

అసమానతలులేని వ్యవస్థ ఏర్పాటుకు
పోరాడిన మహానేత లెనిన్ : సీపీఐ

జోగులాంబ గద్వాల :



అసమానతలులేని వ్యవస్థ ఏర్పాటుకు పోరాడిన మహానేత లెనిన్ అని సీపీఐ జిల్లా కార్యదర్శి బీ ఆంజనేయులు అన్నారు. మంగళ వారం సీపీఐ ఆధ్వర్యంలో ప్రపంచ విప్లవ చైతన్యానికి పోరాటానికి ప్రతీకగా నిలిచి సోషలిస్ట్ రష్యా కార్మిక వర్గం నాయకత్వాన స్థాపించిన లెనిన్ 101వ వర్ధంతిని మంగళ వారం సీపీఐ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించి పూలమాలలతో ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ప్రపంచంలో దోపిడీ పెట్టుబడి భూస్వామ్య వ్యవస్థలలో పేదలు, శ్రామికులు, కార్మికులకు జరుగుతున్న అన్యాయాలకు వెతిరేకంగా మార్క్సిజం సిద్దాంతం తో మొట్ట మొదటి సారిగా రష్యాలో జార్ చక్రవర్తులు వ్యతిరే కంగా పోరాడి కార్మిక రాజ్యాన్ని స్థాపించి సంపదను అందరికి సమా నంగా పంచిన ఘనుడు లెనిన్ మాత్రమేనని ఆయన సేవలను కొనియాడారు . రష్యా లో ఉన్న శ్రమ కార్మిక వర్గానికి విముక్తి కల్పించింది కార్మికులు కూడా దేశాన్ని పరిపాలించగలరని నిరూపించిన మహాశయుడు కూడా లెనిన్ అన్నారు, మనుషుల మధ్య కులాలు వర్గాలు మతాలు అంతస్తులు అనే తేడాలు భేదాబి ప్రాయాలు లేని ఒక గొప్ప వ్యవస్థ నిర్మాణమే మార్క్సిజం అన్నారు. కార్యక్ర మంలో టీపీటీ రాష్ట్ర అధ్యక్షుడు శంకర ప్రభాకర్, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు డ్యాం అంజి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, టీవీపీ నాయ కులు నాగన్న కార్మిక సంఘం నాయకులు పరుష రామ్, ప్రభుదాస్, వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు నరేష్, పూలికల్ భీమన్న తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ - జోగులంబ గద్వాల



గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం గద్వాల టౌన్ 27 వ వార్డ్ చెందిన వి. గీతకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2.50లక్షల చెక్కును ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అందజేశారు. అదేవిధంగా రూ.2.50లక్షలను గద్వాల టౌన్ 27 వ వార్డ్ చెందిన టీ.నర్సింహులు కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మురళి, ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్, నాయకులు వెంకటస్వామి,కిరణ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ - గట్టు

సంగారెడ్డి పట్టణంలో జరిగే సిపిఎం పార్టీ నాల్గవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు ఏ. నర్మద మహిళలకు , కార్మిక కర్షకులకు, రైతులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్‌లో తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభల పోస్టర్ లను విడుదల చేశారు. ప్రజా పోరాటాలకు అండగా నిలవాలని ప్రజల నుంచి స్వచ్చందంగా విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఐ (ఎం) నాలుగవ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి పట్టణంలో జనవరి 25 నుంచి 28 వరకు 4 రోజుల పాటు జరుగుతాయని తెలిపారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలలో ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) పార్టీ చేసిన పోరాటాలను , సాధించిన విజయాలను చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి చేయాల్సిన పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. అదే సందర్భంలో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మతోన్మాత భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యంగా ఉంచి సంఘటితం చేసేందుకు భవి ష్యత్ కార్యాచరణను రూపొందించుకునే ఈ మహా సభలకు రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజల అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. ప్రజలకు అండగా నిరంతర పోరాటాలు చేస్తున్న సీపీఐ(ఎం) పార్టీకి ఆర్థిక సహకారాలు అందించి ప్రజా ఉద్యమాలకు అండగా నిలవాలని ప్రజలను కోరారు. మహా సభలకు విరివిరివిగా విరాళాలు అందించి మహా సభలు విజయవంతానికి సహకరించి భవిష్యత్ ప్రజా పోరా టాలకు అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు . ఈ మహా సభలలో రైతులు, మహిళలు , కార్మికులు, విద్యార్థులు, వివిధ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి వాటి పరిష్కార మార్గాలను,ప్రత్యామ్నాయాలను ప్రజల ముందుం చుతామని , రాష్ట్ర సమగ్రాబివృద్ధి కోసం జరిగే ఈ మహా సభలకు సీపీఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్ బీవీ రాఘవులు, రాష్ట్ర నాయకత్వం హాజరయ్యే రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి టీ తిమ్మప్ప, నాయకులు గొర్లకాన్ దొడ్డి ఆంజనే యులు , నారాయణ, శాంతి రాజు, హమాలీ లు స్వామి, తిపయ్య, నర్సీములు, శాంతప్ప, కేవీపీస్ జిల్లా కార్యదర్శి కారేప్ప పాల్గొన్నారు.



పోరాటాలతోనే సమస్యల పరిష్కారం : సీఐటీయూ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



రాజీలేని పోరాటాలతోనే కార్మిక వర్గం తమ హక్కులను పరిరక్షించుకోగలదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్‌లోని గోదాముల వద్ద సివిల్ సప్లై హమాలీ కార్మికుల పోరాటం ఫలితంగా పెరిగిన సర్క్యులర్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పౌరసరఫరాల సంస్థలో పనిచేస్తున్న సివిల్ సప్లై కార్మికులు గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, తక్షణమే జీవో కాపీని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు వారం రోజుల పాటు సమ్మె చేశారని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం, అధికార యంత్రాంగం సమ్మె విచ్చిన్నానికి అనేక కుట్రలు చేసిందని అన్నారు. ఎన్ని కుట్రలు చేసిన కార్మికవర్గం నిరవధికంగా తన సమ్మెను కొనసాగించి ప్రభుత్వం దిగివచ్చేంత వరకు పోరాడిందని అన్నారు. ప్రభుత్వానికి అనుకూలంగా ఉండే కొన్ని యూనియన్లు కార్మిక వర్గాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసిన సీఐటీయూ కార్మికులను ఐక్యంగా ఉంచి పోరాటాన్ని కొనసాగించిందని అన్నారు . పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి హామీ మేరకు కార్మికులు సమ్మెను విరమించారని అన్నారు. కార్మిక వర్గం రాజీలేని పోరాటాలద్వారా సమస్యలు పరిష్కారమవుతాయని మరొకసారి స్పష్టమైందన్నారు. అన్ని రంగాల కార్మికులు కార్మిక వర్గ ఉద్యమాల ద్వారా మాత్రమే కార్మిక వర్గం సమస్యల పరిష్కార మవుతాయని గుర్తుంచుకోవాలని అన్నారు. రేపు ఉదయం 10 గంటలకు సివిల్ సప్లై హమాలీ కార్మికుల విజయోత్సవ సభను సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్నామని , నాలుగు స్టాక్ పాయింట్‌ల నుంచి కార్మికులు హాజరు కానున్నారని తెలిపారు. కార్యక్రమంలో సివిల్ సప్లై యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి శివకృష్ణ, నరేష్ , చిన్న అశోక్ , నందకిషోర్ ,గోవిందు , ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆశ, అత్యాశలే సైబర్ నేరగాళ్ల ఆయుధాలు

• ఎస్పీ టీ. శ్రీనివాసరావు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



"విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని,విదేశీ యాత్రలకు పంపుతామని, రక రకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి, ప్రజల నుంచి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి, వారితో మరికొంత మందిని సభ్యు లుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ, ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టే కొత్తకొత్త టెక్నిక్‌లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారని ,ఇలాంటి నూతన స్కీంల పట్ల, నేరగాళ్ల పట్ల జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందనీ ఎస్పీ టీ శ్రీనివాస రావు మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. ప్రస్తుతం సైబర్ నేరాలు జరుగుతున్న తీరు, సైబర్ నేరాలకు ప్రజలు గురైతున్న విధానం , ప్రజలు సైబర్ నేరాలకు గురి కాకుండా జాగ్రత్త పడాల్సిన అవశ్యకత పై వివరించారు. మొబైల్ కు లేదా సోషల్ మీడియా ప్లాట్ ఫాం అయినా ట్విట్టర్ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రంలు వినియోగదారులకు వివిధ పేర్లతో లింక్ ద్వారా ఫైల్ వస్తుందని దానిని ఇన్స్టాల్ చేసుకున్నాక అప్లికేషన్ లో రిజిస్టర్ అయిన తరువాత ఒక వాట్సాప్ గ్రూపునకు యడ్ చేస్తారని , వారు అంతకు ముందు పెట్టినా ఎన్వెస్మెంట్, వచ్చినా ప్రాఫిట్ కు సంబంధించిన నకిలీ పత్రాలను గ్రూపు లో షేర్ చేయగా వాటిని నమ్మి మొబైల్ వినియోగ దారులు ఇన్వెస్ట్మెంట్ పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. మొదట చిన్నా చిన్న అమౌంట్ కు లాభాలు వెంటనే ఇస్తారని, ఎక్కువ అమౌంట్ పెట్టాక రెస్పాండ్ కారని, ఇంకో విధానంలో నెక్ట్ లెవెల్ అంటూ ఎక్కువ అమౌంట్ తో ఎక్కువ సంఖ్యలో ఒకరి క్రింద ఒకరిని జాయినింగ్ చెపిస్తూ, వీక్ ఎండ్ లలో సక్సెస్ మీటింగ్ లు పెడుతూ ఎక్కువ మందిని జాయిన్ చేపించిన వారిని సత్కరిస్తూ మరింత ఎక్కువ మందిని జాయిన్ చేసేలా ప్రోత్సహిస్తారని , ఎక్కువ సంఖ్యలో ప్రజలు జాయిన్ అయి భారీగా పెట్టుబడులు పెట్టాక ఒకే సారి కంపని ఎత్తేస్తారని, ప్రజలు ఒక్క ముఖ్య విషయం గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. ఎవరూ మనకు ఎటువంటి సంబంధం లేని వాళ్లు మనకు ఏ విధమైన ఆర్థిక ప్రయోజనం ఊరికే చేయరని, నమ్మించి, మభ్యపెట్టి, వంచించి మన దగ్గరి, మన ద్వారా మరికొందరి కష్టార్జితాన్ని కొల్లగొట్టడమే వారి పని అన్నారు. ఇలాంటి నేరాల పట్ల, మొబైల్ ఫోన్లను చూసే మనకు ఫేస్‌బుక్, వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, ఈమెయిల్, ఫోన్ కాల్ ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఈ కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగకండి, తొందరపడి బాధలను, నష్టాలను కొని తెచ్చుకోకండి. ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ కి గానీ www.cybercrime.gov.in ద్వారా కానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటనే పూర్తి వివరాలతో ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు . జిల్లా లో జరుగుతున్న సైబర్ నేరా లను జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్స్పెక్టర్ రాజు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బాధితులు వెంటనే పోలీస్ స్టేషన్ లలో సైబర్ వారియర్స్ ను కలిసేలా చేసి సంబంధిత బ్యాంకు వారితో మాట్లాడి అమౌంట్ ను హెూల్డింగ్ చెపించడం, గ్రామాలలో సైబర్ వారియర్స్ ద్వారా ప్రజలకు అవేర్నెస్ కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఆశావర్కర్లకు రూ.18వేలు వేతనం చెల్లించాలి

• సీఐటీయూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పద్మ, సునీత

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18వేలు ఫిక్స్ వేతనం నిర్ణయించి అమలు చేయాలని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పద్మ సునీత డిమాండ్ చేశారు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని నోబెల్ స్కూల్ నుండి పాదయాత్ర ప్రారంభించి కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకొని కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సూపరింటెంట్ జోషి గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 సెప్టెంబర్ 23 నుండి 15 రోజుల పాటు ఆశ వర్కర్లు నిరవధిక సమ్మె చేశారని అన్నారు సమ్మె సందర్భంగా అప్పటి కమిషనర్ ఆశా వర్కర్లకు రూ.18 వేల ఫిక్స్ వేతనం ఇస్తామని, ఆశావర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ లతో కమిటీ వేస్తామని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ప్రభుత్వం హామీల అమలులో గత ప్రభుత్వం దారుణంగా విఫలమైందని , అందుకే ఆశాకార్యకర్తలు గత ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపారని అన్నారు . కాంగ్రెస్ కూడా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆశావర్కర్లకు ఫిక్స్ వేతనం ఇస్తామని ఉద్యోగ భద్రత కల్పించి ప్రసూతి సెలవులు ఇస్తామని తదితర అనేక హామీలను ఇచ్చిందని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సంవత్సరం పూర్తయిన ఇప్పటివరకు సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదని విమర్శించారు . పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎం పోస్టులో ప్రమోషన్లు కల్పించాలని, వెయిటేజ్ మార్కులు నిర్వహించి అమలు చేయాలని ఆశాకార్యకర్తలకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే దీర్ఘకాలిక ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మమ్మ మాధవి కాంతమ్మ చెన్నమ్మ సుజాత సరస్వతి జయమ్మ మమత అనసూయ సీఐటీయూ జిల్లా కార్యదర్శి వివి నరసింహ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ వివిధ మండలాల నుండి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత కుట్టు మిషన్లకు దరఖాస్తు చేసుకోండి

• జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రమేష్‌బాబు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ (టీజీ సీఎంఎఫ్‌సీ) ద్వారా శిక్షణ పూర్తి చేసిన పేద, నిరుద్యోగ, అర్హులైన క్రైస్తవ మైనారిటీ మహిళలకు "ఇందిరమ్మ మహిళా శక్తి పథకం" కింద ఉచిత గృహ కుట్టుమిషన్లను అందించేందుకు దరఖాస్తు గడువు తేదీ ఈనెల 25 వరకు పొడిగించినట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.పీ. రమేష్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టీజీ సీఎంఎఫ్‌సీ, ప్రభుత్వ సంస్థ ద్వారా టైలరింగ్ కోర్స్ లో నైపుణ్యాలను స్వయం ప్రతిపత్తి తో పెంచుకునే ఉద్దేశంతో టీహెచ్‌ఓబీఎంఎంఎస్ వెబ్ పోర్టల్ ద్వారా క్రైస్తవ మైనారిటీ మహిళలు తమ దరఖాస్తు ఫారంలను tgobmms.cgg.gov.in వెబ్సైట్‌లో ఈ నెల 25వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తు ఒక హార్డ్ కాపీని అవసరమైన పత్రాలతో పాటు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలని కోరారు. క్రైస్తవ మైనారిటీ కమ్యూనిటీకి చెందిన నిరుద్యోగ మహిళలు, విడాకులు పొందినవారు వితంతువులు, అనాధలు, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. కనీస విద్యార్హత 5 వ తరగతి చదివి ఉండాలని, తెల్ల రేషన్ కార్డు,ఆధార్ కార్డు, వయోపరిమితి 18 నుంచి 55 సంవత్సరాలు (ఓటర్ ఐడి కార్డు) కలవారు, వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో 1. 50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు ఉండాలని, ప్రభుత్వం ద్వారా టీజీ సీఎంఎఫ్‌సీ టైలరింగ్ కోర్సులో శిక్షణ ధ్రువీకరణ పత్రం ఈ పథకానికి అర్హత అని తెలిపారు. శిక్షణ పొందిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ఒక కుటుంబానికి ఒక కుట్టు మిషన్ మాత్రమే ఇవ్వనున్నట్లు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా టీహెచ్‌ఎంఎఫ్‌సీ నుంచి ఆర్థిక సహాయం పొందలేదని దరఖాస్తుదారుడు స్వీయ ప్రకటన ఇవ్వాలనీ, మిగితా వివరాలకు సెల్ నెంబర్ 7013032567 సంప్రదించాలని సూచించారు.

రైతు శేఖర్‌రెడ్డి ఆత్మహత్య.. ప్రభుత్వ హత్యే : బీఆర్ఎస్‌వీ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



మనపాడు మండల కేంద్రానికి చెందిన రైతు శేఖర్ రెడ్డి ఆత్మహత్య ప్రభుత్వ హత్య అని బీ ఆర్ ఎస్ వీ జిల్లా కోఆర్డినేటర్ పల్లయ్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నియమించిన రైతు ఆత్మహత్యల కమిటీ చైర్మన్ గా నియమించిన మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు.. మంగళవారం మనోపాడు మండల కేంద్రంలో రైతు శేఖర్ రెడ్డి పార్థీ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ మనపాడు మండల కేంద్రానికి చెందిన బొంకూర్ శేఖర్ రెడ్డి కి 6 ఎకరాల పొలం ఉన్నదని, కేసీఆర్ హయంలో సాగునీటికి డోకా లేకపోవడం, రైతులకు తగిన ప్రోత్సాహం పొందడంతో మరింత పొలాన్ని కౌలుకు తీసుకొని పంటలు సాగు చేసేవారన్నారు. కాంగ్రెస్ సర్కార్ వచ్చాక సాగనీరు సరిగా అందక, దిగుబడి తగ్గిపోవడం, కుటుంబ పోషణ భారంగా మారడంతో దాదాపు రూ.8 లక్షల అప్పు లు మీద పడ్డాయని అన్నారు. ఈ రాష్ట్రంలో ఇప్పటికే దాదాపు 400 మంది పైగా చనిపోవడం దురదృష్టకరమన్నారు. ఈ హత్యలన్ని ముమ్మాటికీ కాం గ్రెస్ ప్రభుత్వ హత్యలేనని అన్నారు. బీఆర్ఎస్ రైతుల పక్షాన నిలబడుతోందని, ఎవరూకూడా ఈ రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకోవద్దు అని, కాంగ్రెస్ సర్కార్ పై కొట్లాడి వాళ్ల మెడలు వంచి హామీలను అమలుకు పోరాటంను ఉధృతం చేసిందని అన్నారు. తక్షణమే రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు చేసుకున్న ప్రతి రైతుకు రూ.25 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దామోదర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ అయ్యన్న , రైతులు కృష్ణ రెడ్డి, శంకర్, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

రేపు జాబ్ మేళా

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లాలోని నిరుద్యోగ యువతకు హైదరాబాద్, గద్వాలలోని కంపెనీలలో శిక్షణ, ఉపాధి కల్పించుటకు జిల్లా ఉపాధికల్పనా శాఖ ఈ నెల 23 న (గురువారం) ఉదయం 11.00 గంటలకు బీసీ స్టడి సర్కిల్, గద్వాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో పాల్గొను నిరుద్యోగులు 18 నుంచి 35 సంవత్సరాల్లోపు ఉండి విద్యార్హత ఎస్ ఎస్ సి, ఇంటర్, ఐటిఐ ఎలక్ట్రీషియన్ డిప్లమా, ఏదైనా డిగ్రీ అర్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు.జాబ్ మేళాలో ఎంపికైన నిరుద్యోగులకు శిక్షణ అనతంరం హైదరాబాద్ , కర్నూల్ , గద్వాల్ జిల్లాల లో ప్రథం ఫౌండేషన్, వినూత్న ఫర్టిలైజర్స్, దివ్యశ్రీ గ్రూప్ కంపెనీ లలో ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకా శాన్ని సద్విని యోగం చేసుకోవాలని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక కోరారు.

మాచర్లలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ - గట్టు



మండలంలోని మాచర్ల గ్రామంలో లైబ్రరీ ఏర్పాటు చేయాలని కోరుతూ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బుడకుల ప్రకాష్ జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎల్కూర్ శ్రీనివాస్‌కు ఆయన చాంబర్‌లో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బుడకుల ప్రకాష్ మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే విద్యలోనే వెనుకబడిన మండలం గట్టు మండలం అటువంటి మండలంలోని మాచర్ల గ్రామంలో చాలామంది యువకులు డిగ్రీ , పీజీ , బీఈడీ చేసిన విద్యార్థులు ఎంతోమంది ఉన్నార న్నారు. వారికి చదువుకోవడానికి గ్రంథాలయం ఏర్పాటు చేయాలని గ్రంథాలయ చైర్మన్‌ను కోరారు. రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి లైబ్రరీ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో కృష్ణంరాజు, మార్కెండేయ దిలీప్, రవీంద్ర, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
ఉమ్మడి మహబూబ్‌నగర్
బుధవారం | జనవరి 22.2025 | www.navatelangana.com

తప్పిన ప్రమాదం



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన ఉప్పునుంతల మండలంలోని మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం చైర్మన్ వేముల నరసింహారావు కారు బోల్తా పడి పెను ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఉప్పునుంతల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ గ్రామసభకు హాజరై పెద్దాపూర్ గ్రామానికి తిరిగి వస్తుండగా ప్రయాణంలో జప్తి సదగోడు గ్రామంలోని చాకలి మొరుసు మలుపు వద్ద కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న నెంబర్ రాయికి ఢీ కొట్టి టైర్ పగిలి అదుపుతప్పి పక్కనే ఉన్న కరిగేట పొలంలోకి దూసుకెళ్లి పాల్టీ కొట్టింది కారులో ఉన్న ఆయనకు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. గ్రామస్తులు రైతులు గమనించి ఆయనను బయటకు తీసి ట్రాక్టర్ జెసిబి సహాయంతో కార్ ను బయటికి లాగారు. లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ప్రాణాపాయం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు.

ప్రజా పాలన గ్రామ సభ
విజయవంతం



నవ తెలంగాణ -ఊట్కూర్

మండల పరిధిలోని ఓబ్లాపూర్ గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా ఇంద్రమ్మ ఇల్లు రేషన్ కార్డులు కోసం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ఏవో గణేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అర్హులైన ప్రతి ఒకరికి పథకాలాన్ని వారికి అందేలా చేయాలని కృషి చేయటం జరుగుతుందన్నారు.కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ గౌడ్ అంజప్ప శంకరప్ప వెంకటప్ప శివశంకర్ వ్యవసాయ శాఖ ఏ ఈ వో చరణ్ గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మీదేవి ఆర్ ఐ వెంకటేష్ అంగన్వాడీ టీచర్లు వాణిశ్రీ రాధమ్మ గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

మొదలైన గ్రామసభలు



నవతెలంగాణ గట్టు

మండల పరిధిలోని మాచర్ల మల్లంపల్లి గొర్లఖాన్దొడ్డి తుమ్మలచెరువు బస్వాపురం సల్కాపురం గ్రామాలలోని మంగళవారం నాడు గ్రామసభలు నిర్వహించారు బసవపురం గ్రామంలో రేషన్ కార్డుల దరఖాస్తు 52 ఇంద్రమ్మ ఇండ్లు మూడు ఆత్మీయ భరోసా దరఖాస్తు రాలేదు అదేవిధంగా తుమ్మలచెరువు గ్రామంలో 148 రేషన్ కార్డులు ఐదు ఇంద్రమ్మ ఇండ్లు 10 రైతు భరోసా మాచర్లలో 296 రేషన్ కార్డు 15 ఇంద్ర ఇండ్లు 36 రైతు భరోసా గొర్లఖాన్దొడ్డి గ్రామంలో 75 రేషన్ కార్డులు 12 ఇందిరమ్మ ఇండ్లు 36 ఆత్మీయ భరోసా మల్లంపల్లి గ్రామంలో 30 రేషన్ కార్డులు ఇంద్రమ్మ ఇండ్లు నాలుగు ఆత్మీయ భరోసా 5 సల్కాపురంలో రేషన్ కార్డులు 52 ఇంద్ర ఇండ్లు మూడు ఆత్మీయ 5 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో చెన్నయ్య తెలియజేశారు హాయ్ గ్రామంలో పాల్గొన్న అధికారులు కార్యక్రమంలోని తాసిల్దార్ వీరభద్రప్ప ఏపీవో స్వామి ఎంఈఓ నల్లారెడ్డి పంచాయతి కార్యదర్సులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలా.. లేక కాంగ్రెస్ సభలా

బీజేపీ మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప

నవతెలంగాణ క్రిష్ణా

బీజేపీ మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా కార్యక్రమలపై క్రిష్ణ మండలంలోని చేగుంట, మాగనూర్ మండలంలోని మందిపల్లి లో నిర్వహించిన గ్రామ సభల్లో వేదిక పై ఎమ్మెల్యే, అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు కూడా కూర్చొని ప్రోటోకాల్ కు విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమని తలపించే విదంగా అధికారులు నడుచుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.

లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

- అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ.

నవతెలంగాణ- వంగూరు

లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమంగల్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ స్టార్స్ ఆధ్వర్యంలో వంగూర్ మండలంలోని పోల్కంపల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన స్థానిక శాసనసభ్యుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ఇలాంటి మారుమూల ప్రాంతాలలో ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ లను అభినందించామన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమంగల్ కార్యక్రమాలను తాను పరిశీలిస్తున్నానని గ్రామీణ ప్రాంతాల్లో అత్యుత్తమ సేవలు అందిస్తున్న వీరిని ప్రశంసించడం , ప్రోత్సహించడం ఎంతో అవసరమని చెప్పారు.ఈ కార్రÿమంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ ఎల్ సి ఐ ఎఫ్ ఏరియా లీడర్ లయన్ ఎస్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అత్యుత్తమ కార్పొరేట్ సేవలు అందించడం మామూలు విషయం కాదని అందుకు కారణం అయిన డాక్టర్స్ అందరూ అభినందనీయులు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ వైస్ గవర్నర్ డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి, పి డి జి లయన్ జి చెన్న కిషన్ రెడ్డి, తెలంగాణ అగ్రికల్చర్ మరియు ఫార్మర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు కె వి యన్ రెడ్డి లతో పాటు క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి , హైదరాబాదు స్టార్స్ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి డాక్టర్ల బృందం డా.దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో డా.కృష్ణ , డా.పోలా మురళీధర్ , డా. మహేంద్రకుమార్ రెడ్డి , డెంటిస్ట్ డా.హరీష్ రెడ్డి లతో కూడిన వైద్య బృందం 690 పైచిలుకు మందికి వైద్య సేవలు ,మందులు మధుమేహ నిర్ధారణ , ఇ సి జి , 2డి ఎకో తదితర పరీక్షలు నిర్వహించారని క్లబ్ పి ఆర్ ఓ పాషా తెలిపారు. పొల్కంపల్లి వాసి స్టార్ క్లబ్ సభ్యులు వెంకటేశ్వర్ రెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించి,పర్యవేక్షించి ,మంచి ఆతిథ్యం ఇచ్చారని , ఇలాంటి దాతల సహకారంతో లయన్స్



క్లబ్ ఆఫ్ ఆమంగల్ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పి డి జి చెన్న కిషన్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో కెవిఎస్ రెడ్డి గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలి

- 30న చలో నాగర్ కర్నూల్
- లక్ష డప్పుల్లో వెయ్యి గొంతుకలో సన్నాహక సభ



నవతెలంగాణ -తాడూర్

జనవరి 30 న నాగర్ కర్నూల్ లో లక్ష్యల డప్పులు వేయి గొంతుకల సన్నాహక సభ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను తెలంగాణలో తక్షణమే అమలు చేయాలని చేస్తూ ఫిబ్రవరి 7న ఛలో హైదరాబాద్ వేల గొంతులు లక్ష డప్పులు మహా ప్రదర్శనను విజయవంతం చేయడం కోసం జనవరి 30 తేదీన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సన్నాహక ప్రదర్శన జయప్రదం చేయాలని తాడూర్ మండల కేంద్రంలోని సింగిల్ విండో భవనంలో సన్నాహక సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కోళ్ల శివ హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ 30 సంవత్సరాల నుంచి కొనసాగుతున్న సుదీర్ఘమైన పోరాటం తక్షణమే తెలంగాణలో అమలు చేయాలని వారన్నారు ఎవరి స్వార్ధ ప్రయోజనాలు కోసం కాకుండా న్యాయ మైన డిమాండ్ అందరూ ఆర్థిక రాజకీయ సమానత్వం ఉండాలని ఉద్దేశంతోనే ఎస్సీ వర్గీకరణ న్యాయబద్ధమైందని సుప్రీంకోర్టు రాష్ట్రాలకు ఎస్సీ వర్గీకరణ చేసుకోవాల్సిన అని సూచించింది తెలంగాణలో తక్షణ ఎస్సీ వర్గీకరణ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంగి విజయ్ గడ్డం మాషన్న ఐతోలు లక్ష్మయ్య ఎం ఎస్ పి జిల్లా కన్వీనర్ గుట విజయ్ ఎమ్మార్పీఎస్ కన్వీనర్ సౌంట కాసిం కర్నె పరమేష్ బొనసీ లక్మయ్య బాల్ వెంకటాయ కొత్తపల్లి శివప్రసాద్ బంగారయ్య పరమేశ్వర్ నిరంజన్ పల్లె జంగయ్య అనంతరం ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా రచాల పల్లి రమేష్ అధికారం ప్రతినిధి జుట్టు రామస్వామిఉపాధ్యక్షులు కొమ్ము గోపాల్

26 నుంచి గ్రామ సభలోఎంపిక

- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరి ముదిరాజ్
- ప్రజలు ఎవరు అందోళన చెందవద్దు..
- అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు ..

నవ తెలంగాణ- ధన్వాడ

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్ళ ,రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు అందోళన చెందవద్దు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ది జరుగుతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరి ముదిరాజ్ అన్నారు.

ధన్వాడ మండల గ్రామాలల్లో సభలు ప్రతి గ్రామంలో జరుగుతాయి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పథకాలు అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబాలకు చేరే విధంగా ఉండాలన్నారు.ప్రతి గ్రామంలో గ్రామ సభలు ,వార్డు సభలు జరుగుతుండడంతో అక్కడికి వెళ్లి అధికారుల వద్దకు రేషన్ కార్డులు రానివారు కానీ ,ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో గ్రామ సభల్లోనే ఎంపిక చేయనున్నారు. ఎవరికైనా అర్హత ఉండి రానివారు ఉంటే గ్రామ సభలో అప్లికేషన్ లు పెట్టుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు .. వారు గత 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా...?రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న 10 వేల రూపాయలను 12 వేలకు పెంచడం జరిగింది.దేశంలోనే మొదటి సారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుంది.ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని తెలిపారు.

200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ ఆరోగ్య శ్రీనీ 5-10 లక్షలకు పెంచుకున్నాం. రైతులకు 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశాం..ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం..సన్న వడ్ల కు 500 బోనస్ ఇచ్చాం.. గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం సేకరణ చేసిన 48 గంటల్లోపు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేశాం..ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇప్పటికే అమలు చేస్తున్న పథకాల మాదిరి ఈనెల లోనే మరో 4 పథకాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు.ప్రజలు ఎవరు అధైర్యపడవద్దని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తిస్తాయి..గ్రామాల్లో నేటి నుండి గ్రామ సభలు జరుగుతుండడంతో ఎవరికైనా అర్హత ఉండి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారుల ఉంటే అధికారులకు మీ పూర్తి సమాచారాన్ని ఇవ్వాలి.కింది స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రేషన్ కార్డుల , ఇందిరమ్మ ఇళ్ల పై జరుగుతున్న తప్పుడు సమాచారం పై ప్రజల్లో అవగాహన కల్పించాలి. ఉన్నత అధికారులు ప్రజలకు ప్రభుత్వ పథకాలు ప్రతి గ్రామ సభలో తెలియపరుస్తూ సద్వినియోగపరుచుకోవాలని మండల ప్రజలను కోరారు.